దిశా చట్టం, మహిళా సాధికారతపై చర్చ

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : జిల్లా కేంద్ర గ్రంథాలయం కడప వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా కడప నగరంలోని ఉర్దూ బాయ్స్ హై స్కూల్ నందు 'రంగవల్లి" కార్యక్రమం నిర్వహించారు. విజేతలను ప్రకటించి బహుమతులు ఇవ్వబడునని గ్రంథాలయ అధికారులు తెలిపారు. అనంతరం "దిశా చట్టం,మహిళా సాధికారత పై చర్చ" కార్యక్రమాన్ని జిల్లా గ్రంథాలయ చైర్ పర్సన్ ఎల్ .ఉషారాణి అధ్యక్షతన నిర్వహించారు. చర్చా కార్యక్రమంలో ఉషారాణి మాట్లాడుతూ ఈ చట్టం మహిళలకు రక్షణగా ఉంటుందని, పిల్లలకు రక్షణ కల్పించే విషయంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తున్నదని వీటిని ఉపయోగించుకొని మహిళలు ఎదగవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. విశిష్ట అతిథులుగా హాజరైన ఐసీడీఎస్ పీడీ ఎం.ఎస్.రాణి మాట్లాడుతూ బాలికలు క్రమశిక్షణగా చదువుకొని ఉన్నత స్థానానికి చేరుకోవాలన్నారు. అనంతరం దిశా పోలీస్ స్టేషన్ ఎస్.ఐ జ్యోతి, దిశా పోలీస్ స్టేషన్ సి.ఐ లక్ష్మీదేవి మాట్లాడుతూ ఇప్పుడు ఉమ్మడి కుటుంబాలు లేవని అందువలన పెద్దల నుండి పిల్లలకు అందవలసిన క్రమశిక్షణ, రక్షణ కరువైందని అన్నారు. పాటల రూపంలో విద్యార్థులను చైతన్యపరిచే విధంగా మాట్లాడారు. సమగ్ర శిక్ష జిల్లా పథక అధికారి అంబవరం ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న పథకాలను ఉపయోగించి జీవితంలో ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఎస్. అమీరుద్దీన్, డిప్యూటీ లైబ్రరీ పవన్, లైబ్రేరియన్లు సుబ్రహ్మణ్యం, జేమ్స్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

పందులను నియంత్రించండి

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక పురపాలిక పరిధిలోని 20వ వార్డు ప్రాంతంలో విచ్చలవిడిగా సంచరిస్తున్న పందులను వెంటనే నియంత్రించాలని ఆ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ ఆలీ కోరారు. శనివారం ఆయన మున్సిపల్ చైర్మన్ మూలె హర్షవర్ధన్‌రెడ్డిని కలిసి వార్డులోని సమస్యలను చైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. పందుల బెడదతో పాటు పారిశుద్యానికి సంబందించి వ్యర్థాలను తరలించే ఆటో వాహనాలు రాని కారణంగా కొంత అసౌకర్యం ఏర్పడుతోందని ఆయన చైర్మన్‌కు వివరించారు. స్పందించిన చైర్మన్ వెంటనే శానిటరీఇన్‌స్పెక్టర్ మధుకుమార్‌ను తన ఛాంబరులోకి పిలిపించి సమస్యలపై చర్చించారు. పందుల సంచారానికి సంబందించి వాటి యజమానులకు ఇప్పటికే నోటీసులు జారీ చేశామని ఆటోలకు మరమ్మత్తు పనులు పూర్తి చేసి అందుబాటులోకి వెంటనే తెస్తామని శానిటరీ ఇన్‌స్పెక్టర్ చైర్మన్‌కు వివరించారు. ఈ అంశాలపైనే రెండవ వార్డు వైసీపీ బాధ్యులు వజ్రా డేవిడ్ కూడా మాట్లాడారు. సమావేశంలో మున్సిపల్ కమీషనర్ జగన్నాథ్ పాల్గొన్నారు.

22న 'ఏ కంపెండియం ఆఫ్ నేమ్స్ ఇన్ వాల్మీకి రామాయణం' పుస్తకావిష్కరణ



విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : డాక్టర్ వేమిరెడ్డి సులోచనాదేవి రచించిన 'ఏ కంపెండియం ఆఫ్ నేమ్స్ ఆన్ వాల్మీకి రామాయణం' పుస్తకావిష్కరణ కార్యక్రమాన్ని తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో తిరుచానూరులో పద్మావతీదేవి బ్రహ్మోత్సవాల సందర్భంగా ముత్యాల పందిరి వాహన సేవ సందర్భంలో నవంబరు 22 మంగళవారం జరుగనున్నట్లు, ఈ పుస్తకాన్ని తాను ఆంగ్లంలో రచించగా తిరుమల తిరుపతి దేవస్థానం వారే ముద్రించారని డాక్టర్ వేమిరెడ్డి సులోచనాదేవి పేర్కొన్నారు. వాల్మీకి రామాయణంలోని పేర్లకు సంబంధించిన సమాచారాన్ని ఇందులో సంక్షిప్తంగా వివరించినట్లు తెలిపారు.డా. వేమిరెడ్డి సులోచనాదేవి (73) వృత్తిరీత్యా వైద్యురాలు. ఆమె వైద్యవృత్తిని విరమించుకున్న తర్వాత ఆంగ్లంలో రచనా వ్యాసంగాన్ని మొదలుపెట్టి 'ఏ డిక్షనరీ ఆఫ్ నేమ్స్ ఇన్ మహాభారత' అనే సాహిత్య గ్రంథాన్ని, 'బ్రీఫ్ హిస్టరీ ఆఫ్ ఇండియా', 'ఇండియా ఇన్ బ్రీఫ్ 1947-2014', ఏ బ్రీఫ్ హిస్టరీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ అండ్ తెలంగాణ బిఫోర్ అండ్ ఆఫ్టర్ బైఫర్‌గేషన్' అనే 3 చరిత్ర గ్రంథాలను రచించారు.

సమష్టి కృషితో బాలల వేదింపుల నివారణ సాధ్యం



విశాలాంధ్ర-వేముల: సమష్టి కృషితో బాలల వేదింపుని నివారణ సాధ్యమని కస్తూర్బాగాంధీ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ శారదమ్మ అన్నారు. స్థానిక కస్తూర్బా పాఠశాలలో బాలల వారోత్సవాల సందర్భంగా పులివెందులకు చెందిన రైడ్స్ చైల్డ్‌లైన్ 1098వారి సహకారంతో శనివారం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శారదమ్మ మాట్లాడుతూ ప్రపంచ బాలల వేధింపుల నివారణ దినోత్సవం సందర్భంగా వేదింపుల నివారణపై బాలికలకు అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. బాలికలపై జరుగుతున్న అఘాయిత్యాలు, ఆకృత్యాలు, భౌతికదాడులు ప్రతి రోజు మాధ్యమికం ప్రసారాలల్లో, దిన పత్రికలల్లో మనం చూస్తూనే ఉన్నామన్నారు. ఇలాంటి విషయాలపై చైల్డ్‌లైన్ వారు అవగాహన మెరుగుపరచడం శుభపరిణామన్నారు. చట్టాలు అమలుకావాలన్నా వేదింపుల నుంచి రక్షణ పొందాలన్నా ముందుగా బాలలు వారిపై జరిగిన ధైర్యంగా బయటకు వచ్చి చెప్పడం, ఎదుర్కోవడం వంటి సాహసాలను చేయాలన్నారు. ఆపదల నుంచి రక్షించుకునేందుకు చైల్డ్‌లైన్ ఉచిత టోల్‌ఫ్రీ 1098 నంబరుకు ఫోన్ చేయాల్సిందిగా కోరారు. కార్యక్రమంలో కస్తూర్బా అధ్యాపక బృందం, చైల్డ్‌లైన్ కో ఆర్డినేటరు జోసఫ్, కమిటీ సభ్యులు భవాణి, మంజులవాణి, పుష్పరాజ్, చైతన్య డిగ్రీ కళాశాల వాలంటీర్లు పాల్గొన్నారు.

పరిపాలనా దక్షతకు మారుపేరు ఇందిరమ్మ: కాంగ్రెస్

విశాలాంధ్ర-పులివెందుల: పరిపాలనా దక్షతకు మారుపేరు భారత్ మాజీ ప్రధాని, స్వర్గీయ ఇందిరాగాంధీ అని కాంగ్రెస్‌పార్టీ పులివెందుల నియోజకవర్గ ఇన్‌చార్జి వేలూరు శ్రీనివాసరెడ్డి కొనియాడారు. స్థానిక కాంగ్రెస పార్టీ కార్యాలయంలో శనివారం స్వర్గీయ ఇందిరాగాంధీ 105వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ దేశంలోనూ రాష్ట్రంలోనూ ప్రజలు ఇందిరమ్మ రాజ్యం కావాలని కోరుకుంటున్నారన్నారు. ఇప్పటికీ పేదల హృదయాలల్లో ఆమె గూడు కట్టుకుని ఉందన్నారు. ఇందిరమ్మ హాయంలో ప్రవేశపెట్టిన అన్ని రకాల సంక్షేమ పథకాలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయాయన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న పార్టీలను ప్రజలు సాగనంపాలనే నిర్ణయానికి వచ్చారన్నారు. భారత్ జోడో యాత్ర సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌లో ప్రవేశించిన రాహుల్‌గాంధీ విభజన అంశాలపై స్పష్టతనివ్వడం కాంగ్రెస్‌పార్టీకి కలిసొస్తుందన్నారు. ఇందిరమ్మ రాజ్యం - ఇంటింటా సాధ్యం అన్న నినాదంతో ముందుకు వెళ్తామన్నారు. ఈ నినాదంతో రాబోవు ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ దేశమంతటా విజయం సాధిస్తుందని శ్రీనివాసరెడ్డి ధీమా వ్యక్తంచేశారు.

జగనన్న కాలనీలో అక్రమ గోడౌన్ పనులు ఆపాలి:సిపిఐ

విశాలాంధ్ర-బద్వేల్ : రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మాణం చేపడుతున్న జగనన్న కాలనీలో అనేక అవినీతి అక్రమ జరుగుతున్నాయని తెలుసుకున్న సిపిఐ బద్దెల పట్టణ సమితి ఆధ్వర్యంలో శనివారం చెన్నంపల్లె గ్రామ పొలంలో నిర్మిస్తున్న జగనన్న కాలనీ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీర శేఖర్ మాట్లాడుతూ చెన్నంపల్లె గ్రామ పొలంలో జగనన్న కాలనీలో జరుగుతున్న పనుల్లో అనేక అవినీతి అక్రమాలు జరుగుతున్నాయని కాంట్రాక్టర్ గా ఉన్న వ్యక్తి" కంచె చేను మేస్తే కాచేవాడు ఎవరని" అన్న చందంగా కాంట్రాక్టర్ దాదాపు వెయ్యి మంది పైబడిన వారికి ఇళ్ల స్థలాల కేటాయిస్తే ఇప్పటివరకు కేవలం 270 మంది లబ్దిదారులకు బేస్మెంట్స్ వేశారని, చాలామంది జగనన్న ఇల్లు కట్టుకోవడానికి బిల్లు రాకపోవడంతో ఇబ్బంది పడుతున్నారన్నారు. ఇక్కడ కాంట్రాక్టర్‌గా ఉన్న ఒక వ్యక్తి తన స్వప్రయోజనాల కోసం లక్షల రూపాయలు ఇప్పటికే సొమ్ము చేసుకున్నాడని ఇది సరిపోక సిమెంట్ గోడౌన్ పేరుతో మరో 10 సెంట్లు ఆక్రమించి నిర్మాణం చేపడుతున్నారని తక్షణమే ఈ పనులను హౌసింగ్ మున్సిపల్ అధికారులు నిలిపివేయాలని డిమాండ్ చేశారు. అవినీతికి పాల్పడుతున్నకాంట్రాక్టర్ పైచర్యలు తీసుకోవాలని లేకుంటే జిల్లా కలెక్టర్, ఆర్డీవోలకు ఫిర్యాదు చేస్తామన్నారు. జగనన్న కాలనీలో సిమెంటు గౌడన్ పేరుతో 10 సెంట్లు స్థలాన్ని ఆక్రమించుకుంటున్న కాంట్రాక్టర్‌పై తక్షణం చర్య తీసుకోవాలని లేకుంటే సోమవారం ఆర్డీవో కార్యాలయం ముందు ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఏరియా కార్యదర్శిజకరయ్య, పట్టణ కార్యదర్శి బాలు, కార్యవర్గ సభ్యులు సంజీవ్, పి.వి రమణ పెంచలయ్య, ఇమ్మానియేల్, కే బాబు, నాగ సుబ్బయ్య, సుబ్బారెడ్డి నాయకులు ఏఐఎస్ఎఫ్ పట్టణ కార్యదర్శి లక్ష్మణ్, సిపిఐ నాయకులు రమణయ్య, రజక చెన్నయ్య పాల్గొన్నారు.

రాష్ట్ర జనరల్ బాడీ సమావేశంలో పాల్గొన్న ముక్తియార్



విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: తెలుగుదేశం పార్టీ రాష్ట్ర జనరల్ బాడీ సమావేశంలో తేదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వీఎస్ ముక్తియార్ పాల్గొన్నారు. శుక్రవారం తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో జాతీయ పార్టీ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన తేదేపా రాష్ట్ర జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ప్రొద్దుటూరు ఇంచార్జ్ డాక్టర్ జీవి ప్రవీణ్‌కుమార్ రెడ్డి, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వీఎస్ ముక్తియార్ పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ భవిశ్యత్తు కార్యాచరణ 2024 ఎన్నికలలో తేదేపా విజయంపట్ల పలు అంశాలు గురించి ఈ జనరల్ బాడీ సమావేశంలో చర్చించినట్లు వీఎస్ ముక్తియార్ తెలిపారు.

ప్రభుత్వ పాలన చూసి ఓర్వలేకే ఆరోపణలు:ఎమ్మెల్యే

విశాలాంధ్ర-చెన్నూరు : ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలతో ప్రజల నుంచి వచ్చే స్పందనను చూసి ఓర్వలేకనే చంద్రబాబుకు మతిభ్రమించి తిట్ల పురాణం ఎత్తుకున్నాడని కమలాపురం ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి ఆరోపించారు. చెన్నూరులోని బలసింగాయపల్లెలో విలేకరులతో మాట్లాడుతూ ప్రతిపక్ష పార్టీకి మతిభ్రమించిందని ప్రజలు తిరుగుబాటు చేస్తే ముఖ్యమంత్రిని తిట్టడం చంద్రబాబు నీచ రాజకీయానికి పరాకాష్ట అన్నారు.కర్నూలులో చంద్రబాబుకు న్యాయ రాజధానిగా కేటాయిస్తే నీవుఅక్కడికి వెళ్లి ఎక్కడ పోగొడతావోనన్న భయంతో ప్రజలు నీపై తిరగబడితే ముఖ్యమంత్రిని తిట్టడం ఎంతవరకు సబబన్నారు. 30 లక్షల మందికి ఇళ్లు ఇచ్చిన ఘనత వైసీపీప్రభుత్వానికి దక్కుతుందని అలాగే మొదటి విడతలో 15లక్షల మందికి ఇల్లు నిర్మించి ఇస్తున్నామని అలాగే ల్యాండ్ అక్విషన్ చేసి లక్షలు వెచ్చించి పేదలకు ఇంటిపట్టాలు ఇచ్చిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. వైసీపీకి ప్రజలు పడుతున్న బ్రహ్మరథాన్ని చూసి చంద్రబాబుకు మతిభ్రమించిందని వచ్చే ఎన్నికల్లో టీడీపీ కానరాదన్నారు. లాస్ట్ ఛాన్స్ అడుగుతున్న చంద్రబాబును ప్రజలు చూసి నవ్వుతున్నారన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ప్రజలు అంతా గమనిస్తున్నారని వారే బుద్ధిచెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మాసీమబాబు, రఘురామిరెడ్డి, లేవాకు ఈశ్వర్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, ఎంపీపీ చీర్ల సురేష్‌యాదవ్, ఉపాధ్యక్షుడు ఆర్ఎస్ రెడ్డి (చిన్న), మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జీఎన్ భాస్కర్‌రెడ్డి, దిలీప్‌రెడ్డి, సర్పంచ్‌లసంఘం అధ్యక్షుడు సొంటం నారాయణరెడ్డి, సర్పంచ్ తుంగా చంద్రయాదవ్, కల్యాణ్, కోఆప్షన్ మెంబర్ వారీష్, యువ నాయకులు కేశవరెడ్డి, ఎంపీటీసీ దుంపా నాగిరెడ్డి, ప్రదీప్‌రెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, చంద్రారెడ్డి, ఉమామహేశ్వర్‌రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆశాలు, వాలంటీర్లు ఇంటింటి వెళ్ళి ఎల్‌సిడిసి పరీక్షలు చేయాలి: డిప్యూటీ డీఎంహెచ్ఓ

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : మండలంలోని ఆశ కార్యకర్తలు, వాలంటీర్లు ప్రతి ఒక్కరిని పరీక్షించి స్పర్శలేని మచ్చలు ఉన్నాయా లేవా నొప్పి ఉన్న మచ్చలు ఉన్నాయా అని పరీక్షించాలని కడప జిల్లా డిప్యూటీ డీఎంహెచ్ఓ ఖాదర్‌వలి అన్నారు. శనివారం ఒంటిమిట్ట మండలంలోని నర్వకాటిపల్లె గ్రామంలో ఇంటింటా సర్వే జరుగుతున్న ఎల్‌సీడీసీ సర్వేను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశకార్యకర్తలు, వాలంటీర్లు ఇంటింటా తిరిగి వారికి ఉన్నాయా లేవా వారున్నారా లేరా ఎక్కడికైనా పక్క రాష్ట్రాలకు, విదేశాలకు వెళ్లారా అనేది గుర్తించాలన్నారు. ముఖ్యంగా స్పర్శలేని మచ్చలు, వెంట్రుకలు లేని మచ్చలు, చెమటపట్టని మచ్చలుంటే అవి కుష్టువ్యాధి కిందకు వస్తాయని వెంటనే ఏఎన్ఎంకు చెప్పి ఒంటిమిట్ట పీహెచ్‌సీకి వెళ్లేలా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమం ఈ నెల 15 తేదీ నుంచి వచ్చేనెల 5 వరకు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ డాక్టర్ హిమశ్వేత, డాక్టర్ షబీన, సూపర్‌వైజర్ బాష, ఏఎన్ఎం పుష్పకుమారి, ఆశ కమల పాల్గొన్నారు.

ప్రతి ఏడాది సన్మానం

అల్ షిఫా వ్యవస్థాపకులు ఎస్ఎండి రఫీ

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ప్రపంచ పురుషుల దినోత్సవం పురస్కరించుకుని ప్రతి ఏడాది సేవ చేసిన వారిని సన్మానిస్తామని అల్ షిఫా వ్యవస్థాపకులు ఎస్ఎండి రఫీ పేర్కొన్నారు. శనివారం హౌస్ బిల్డింగ్ సొసైటీ సమావేశ మందిరంలో ప్రపంచ పురుషుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో వివిధ రకాల వర్గాల వారికి పురుషులు అనేక సేవా కార్యక్రమాలను చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం, దాతలు ప్రోత్సహిస్తే మరిన్ని సేవా కార్యక్రమాలను నిర్వహించడంలో ముందుంటామని చెప్పారు. పురుషుల దినోత్సవం రోజు సేవా తత్పరులను మహిళలు సన్మానించడం సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలను నిర్వహిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో అబ్దుల్ కలాం సేవాసమితి వ్యవస్థాపకులు పఠాన్ తౌహీద్ ఖాన్, న్యాయవాది ఉదయశ్రీ, పర్వీన్ నాజ్, ఎస్ఎండి తాహీర్, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

విద్యార్థులు గ్రంథాలయాలకు వెళ్లాలి

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : మండలంలోని విద్యార్థులందరు లైబ్రరీకి వెళ్లేలా కృషి చేయాలని ఒంటిమిట్ట ఎంఈవో వెంకటసుబ్బయ్య, సర్పంచ్ కత్తి సుజాత అన్నారు. శనివారం మండలంలోని గ్రంథాలయ శాఖ ఆధ్వర్యంలో 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ వారోత్సవాలకు విశిష్ట అతిథులుగా ఎంఈవో వెంకటసుబ్బయ్య, సర్పంచ్ కత్తి సుజాత పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చిత్రలేఖనం, వ్యాసరచన వకృత్వపోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు గ్రంథాలయాలకు వెళ్లి అక్కడ ఉండే విజ్ఞాన బాండారాన్ని చదివి విజ్ఞానం పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి హెడ్మాస్టర్ అంజి, సాయిభారతి హైస్కూల్ ఉపాధ్యాయులు సుబ్బరామయ్య, పద్మజ, గ్రంథాలయ నిర్వాహకుడు సుధాకర్ పాల్గొన్నారు.

పక్కా గృహాలను నాణ్యతతో నిర్మించండి

హౌసింగ్ పీడీ సుబ్రహ్మణ్యం, ఎంపీపీ చీర్ల

విశాలాంధ్ర - చెన్నూరు : పేద ప్రజలకు నిర్మించే పక్కా గృహాలను కాంట్రాక్టర్ నాణ్యతతో నిర్మించాలని అధికారులకు హౌసింగ్ పీడీ సుబ్రహ్మణ్యం ఎంపీపీ చీర్ల సురేష్ యాదవులు సూచించారు. శనివారం జగనన్న కాలనీలో పక్కా గృహాలను నిర్మించే వాటిని అధికారులతో కలిసి వీరు పరిశీలించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ పేద ప్రజలందరికీ జగనన్న కాలనీలలో నిర్మించ తలపెట్టిన ప్రభుత్వ పక్కా గృహాల నిర్మాణంలో ఎక్కడ రాజీ పడకుండా నాణ్యతతో నిర్మించి ఇవ్వాలని అన్నారు. అంతేకాకుండా బేస్ మట్టాలకు రోజుకు రెండు మూడు సార్లు నీటిని పటాల్సిన అవసరం ఎంతైనా ఉందని కాంట్రాక్టర్లకు తెలిపారు. పక్క గృహాలు వాడే మెటీరియల్‌లో నాణ్యత ఉండే విధంగా చూడాలన్నారు. అందరూ సమిష్టి కృషితో పనిచేసినప్పుడే మనం అనుకున్న లక్ష్యాన్ని చేరుకోగలమన్నారు. ప్రతి శనివారం మండల అధికారులు అందరూ కూడా హౌసింగ్ పై సమావేశం ఏర్పాటు చేసుకుని ఎక్కడైతే ప్రోగ్రెస్ సక్రమంగా లేదో, అక్కడికి సమిష్టి గా వెళ్లి అక్కడి లబ్దిదారులతో మాట్లాడి సకాలంలో పనులు పూర్తి చేసే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ అలీ ఖాన్, ఎంపీడీవో జాన్ వెస్లీ, ఈ ఓపిఆర్డి సురేష్ బాబు, పిఆర్ఏఈ మురళి, ఆర్డబ్ల్యూసీ వినోద్ కుమార్ రెడ్డి, ట్రాన్స్‌కో ఏఈ రామలింగారెడ్డి, ఏపిఎం గంగాధర్, హౌసింగ్ సిబ్బంది, గ్రామ సచివాలయ సిబ్బంది, కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయండి

విశాలాంధ్ర-లింగాల: ఇళ్ల నిర్మాణాలను మరింత వేగవంతం చేయాలని ఎంపీడీఓ సురేంద్రనాథ్ పేర్కొన్నారు. మండలంలోని బోనాల, పెద్దకుడాల, వెలిదండ్ల, పార్నపల్లె గ్రామాలల్లో శనివారం ఆయన క్షేత్రస్థాయిలో గృహ నిర్మాణాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం గృహ నిర్మాణ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుందన్నారు. అధికారులు లబ్దిదారులతో సమన్వయం చేసుకుని ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తయ్యేందుకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో బోనాల వైసీపీ నాయకులు గోపాల్‌రెడ్డి, నిరంజన్‌రెడ్డి, వెలిదండ్ల వైసీపీ నాయకులు మల్లికార్జునరెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

రీ -ఇంజనీరింగ్ యువర్ సెల్ఫ్ అంశంపై సెమినార్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప శివారులోని కె ఎస్ ఆర్ ఎం ఇంజనీరింగ్ కళాశాలలో కళాశాల ప్లేస్మెంట్ సెల్ విభాగం వారి ఆధ్వర్యంలో బీటెక్ తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు రీ - ఇంజనీరింగ్ యువర్ సెల్ఫ్ అనే అంశంపై ప్రముఖ సంస్థ కౌటిల్య ఇన్స్టిట్యూట్ (తిరుపతి) వారు నేడు శుక్రవారం నాడు అనగా 18.11.2022వ తేదీన నిర్వహించారు. విశిష్ట అతిథిగా హాజరైన కంపెనీ డైరెక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ నేటి సాంకేతిక, పోటీ సమాజంలో ప్రభుత్వ ,కార్పోరేట్ రంగాలలో ఉద్యోగ సాధనకు ముఖ్యంగా కావలసిన ఆయుధాలు తార్కిక ఆలోచనతో కూడిన పరిజ్ఞానం కార్పొరేట్ రంగంలో ఒడిదుడుకులు తట్టుకొని ఎదగాలంటే కళా నైపుణ్యం ఎంతో ముఖ్యమైన అంశమని నొక్కి ఒక్క ఒక్కానించారు. అనంతరం తార్కిక పరిజ్ఞానం అనేది పురాతన కాలం నుండి మేధావులు అనుసరిస్తూన్నారని కాలం ఎంతో విలువైనదని, ఆనాటి మేధావులలో ఒకరైన మాజీ రాష్ట్రపతి మిస్సైల్ పితామహుడు డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాంని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అనంతరం ఉన్నత విద్యారంగంలో ప్రవేశం పొందుటకు క్యాట్, జి ఆర్ ఈ ,ఎల్ టి ఎస్ ,వంటి ప్రెస్టీజియస్ కాంపిటీటివ్ పోటీ పరీక్షలపై మంచి అవగాహనతో విద్యార్థులు అడిగిన సందేశాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి (నాని), ప్రధానాచార్యులు డాక్టర్ వి ఎస్ ఎస్ మూర్తి, కంపెనీ ప్రతినిధులు సీనియర్ మేనేజర్ ఎన్ ఎస్ రెడ్డి, బిజినెస్ డెవలప్మెంట్ మేనేజర్ ఎల్ ప్రేమానందరెడ్డి, కళాశాల ప్లేస్మెంట్ ఆఫీసర్ సిద్దిక్, సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

క్రీడాపోటీలకు జెఎన్‌టియు విద్యార్థుల ఎంపిక



విశాలాంధ్ర-పులివెందుల టౌన్: దక్షిణభారత అంతర్‌వర్సిటీల క్రీడాపోటీలకు స్థానిక జెఎన్‌టియు విద్యార్థులు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ జిఎస్ఎస్ రాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల నిర్వహించిన పోటీలల్లో క్రికెట్‌కు సాగర్‌రెడ్డి (మెకానికల్), బాస్కెట్ బాల్‌కు త్రిలోక్ (ట్రిబుల్‌ఈ), హాకీ పోటీలకు రాజేష్ (మెకానికల్), ఖోఖోకు భరత్ (ట్రిబుల్‌ఈ), చెస్‌కు పరశురామ్ (ఈసీఈ), హ్యాండ్‌బాల్‌కు లతిన్ (మెకానికల్), సాఫ్ట్‌బాల్‌కు నాగార్జున (సివిల్),బాల్‌బాడ్మింటన్‌కువెంకటదినేష్ (సివిల్), అలాగే మహిళల విభాగంలో వాలీబాల్‌కు దివ్య (ఈసీఈ), హ్యాండ్‌బాల్‌కు అఖిల (ట్రిబుల్‌ఈ), బాల్ బాడ్మింటన్‌కు తేజశ్రీ (ట్రిబుల్‌ఈ),శిరీష (మెకానికల్) ఎంపికయ్యా రన్నారు. క్రీడాకారులను వైస్ ప్రిన్సిపల్ ఆర్ రమణారెడ్డి, పీఈటీ ఇన్‌చార్జి దామోద ర్‌రెడ్డిలు అభినందించారు. కార్యక్రమంలో వ్యాయామ విభాగం డైరెక్టర్లు ఉపాధ్యాయులు సుధాకర్‌పాల్, దేవిడ్‌కుమార్, సుబ్బారెడ్డిలు పాల్గొన్నారు

ఇందిరమ్మకు ఘన నివాళి

విశాలాంధ్ర-వేముల: స్థానిక గ్రంథాలయంలో శనివారం భారత మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీకి ఘన నివాళులు అర్పించారు. 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకుని లైబ్రేరియన్ గంగాధర్‌యాదవ్ పర్యవేక్షణలో ఇందిరమ్మ 105వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గంగాధర్‌యాదవ్ మాట్లాడుతూ ఇందిరాగాంధీ భారతదేశానికి మొట్టమొదటి మహిళా ప్రధాని అని దేశానికి సేవ చేసిన ఉక్కు మహిళగా పేరు నార్జించారన్నారు. వారం రోజులపాటు జరిగిన వివిధ రకాల పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. వ్యాచారచన పోటీలో ప్రథమ బి గౌరీ, ద్వితీయ బి గౌతమి, తృతీయ స్థానంల్లో పి దేవకిలు నిలిచారు. అలాగే జూనియర్స్ విభాగంలో ఎస్ ఇమ్రాన్ భాష, పి పల్లవి, ఎన్ గంగా, స్వాతిలు చిత్రలేఖనం పోటీల్లో పి మనోజ్, ఎస్ సాత్విక్, ఎస్ మెహెర్‌లు విజయం సాధించారు. కార్యక్రమంలో కస్తూర్బా పాఠశాల ప్రిన్సిపల్ శారదమ్మ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు అభివృద్ధి నిరోధకుడు

విశాలాంధ్ర -పులివెందుల: మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అభివృద్ధి నిరోధకుడని మున్సిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్ ధ్వజమెత్తారు. కర్నూలు జిల్లాలో వైఎస్ కుటుంబ సభ్యులపై చంద్రబాబు చేసిన వ్యాఖ్యలను ఆయన ఖండించారు. ఈ విషయమై ఆయన శనివారం స్థానిక పాత ఎమ్మెల్యే కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ చంద్రబాబుకు మతి భ్రమించి ఏవోవో చౌకబారు వ్యాఖ్యలు చేస్తున్నారన్నారు. వైఎస్ కుటుంబ సభ్యులపై చంద్రబాబు నిరాధారమైన ప్రకటనలు చేయడం పట్ల ఆయన ఆగ్రహించారు. విభజన అనంతరం అధికారం చేపట్టిన చంద్రబాబు ఆంధ్రప్రదేశ్‌ను ఆదోగతిపాలు చేశారని ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన అన్ని రకాల సంక్షేమ పథకాలు విజయవంతం కావడంతో చంద్రబాబుకు దిక్కుతెలియని పరిస్థితి ఏర్పడిందన్నారు. కార్యక్రమంలో వాల్మీక కార్పోరేషన్ డైరెక్టరు అంబకపల్లె నారాయణస్వామి, వైసీపీ విద్యార్థి విభాగం అధ్యక్షుడు పోరెడ్డి జస్వంత్‌రెడ్డి, పౌరసరఫరాలశాఖ డైరెక్టరు హాలు గంగాధర్‌రెడ్డి, కౌన్సిలర్లు పార్నపల్లె కిశోర్, డేనియల్, ఖాదర్‌బాషా, అంకాలమ్మగుడి చైర్మన్ బ్యాటరీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు గ్లౌజ్‌లు పంపిణీ

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక పురపాలిక పరిధిలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు శనివారం మున్సిపల్ చైర్మన్ మూలె హర్షవర్ధన్‌రెడ్డి అప్రాన్స్, చేతి గ్లౌజ్‌లు పంపిణీ చేశారు. శానిటరీ డేను పురస్కరించుకొని చైర్మన్ తన ఛాంబరులో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ సిబ్బంది తమ విధి నిర్వహణను సమర్థవంతంగా నిర్వహించినప్పుడే పారిశుధ్యం మెరుగవుతుందని గుర్తుచేశారు. పట్టణ పరిశుభ్రత పారిశుధ్య కార్మికుల భుజస్కందాలపై ఉన్న వాస్తవాన్ని గుర్తించి అందుకు అనుగుణంగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ పగడాల జగన్నాథ్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ మధుకుమార్, ఆర్ఓ గంగిరెడ్డితో పాటు శానిటరీ సెక్రటరీలు, శానిటరీ వర్క్ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

ప్రజల వద్దకే పాలన

విశాలాంధ్ర-చెన్నూరు : ఇంటి వద్దకే వచ్చి సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అడిగి అందని వారికి అందించేలా చర్యలు తీసుకుంటున్నామని అలాంటి ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందని ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి అన్నారు. శనివారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని బలసింగాయ పల్లె, కనపర్తి గ్రామాలలో చేపట్టారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బడుగు బలహీనవర్గాలకు ప్రభుత్వ పథకాలు అందించాలని వారుఅభివృద్ధి చెందాలని ప్రభుత్వం నవరత్నాలు కార్యక్రమం చేపట్టిందని అందులో భాగంగా ప్రతి ఒక్కరికీ పథకాలు అందుతున్నాయా లేదా అందుకోసమే గడపగడపకు మన ప్రభుత్వం చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మాసీమబాబు, రఘురామిరెడ్డి, లేవాకు ఈశ్వర్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, ఎంపీపీ చీర్ల సురేష్‌యాదవ్, ఉపాధ్యక్షుడు ఆర్ఎస్ రెడ్డి (చిన్న), మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జీఎన్ భాస్కర్‌రెడ్డి, దిలీప్‌రెడ్డి, సర్పంచ్‌లసంఘం అధ్యక్షుడు సొంటం నారాయణరెడ్డి, సర్పంచ్ తుంగా చంద్రయాదవ్, కల్యాణ్, కోఆప్షన్ మెంబర్ వారీష్, యువ నాయకులు కేశవరెడ్డి, ఎంపీటీసీ దుంపా నాగిరెడ్డి, ప్రదీప్‌రెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, చంద్రారెడ్డి, ఉమామహేశ్వర్‌రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

చంద్రబాబు పర్యటనను అడ్డుకోవడం దుర్మార్గం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కర్నూల్ జిల్లా పర్యటనలో ఎక్కడికి వెళ్ళినా ప్రజలు నీరాజనాలు పడుతుండటం, పర్యటన విజయ వంతం కావడంతో వైసిపి నేతలు జీర్ణించుకోలేక చంద్రబాబు క్యాంవాని అడ్డుకోవడం దుర్మార్గమైన చర్య అని టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి వికాస్ హరి మండిపడ్డారు. కడప నగరంలోని టిడిపి కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. రాయలసీమ ఉద్యమం పేరుతో జగన్, వైఎస్సార్సీపీ కూలీలు చంద్రబాబు పర్యటనను అడ్డుకునేందుకు యత్నించడం చిల్లర రాజకీయాలకి నిదర్శమని ధ్వజమెత్తారు. చిత్తశుద్ధి ఉంటే ఈ మూడు సంవత్సరాలలో రాయలసీమ అభివృద్ధి ఎందుకు చేయలేకపోయారని ధ్వజమెత్తారు. వైసిపి ప్రభుత్వం గత మూడున్నర సంవత్సరంలో రాయలసీమకు ఏమి చేయలేక అసమర్థను కప్పిపుచ్చుకునేందుకే పర్యటన అడ్డుకోవాలని చూడటం దుర్మార్గమన్నారు. వైసిపి నేతలు ఇప్పటికైనా ఇటువంటి చర్యలు మానుకోని పక్షంలో ప్రజలు బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు. సమావేశంలో పార్లమెంట్ మీడియా కో ఆర్డినేటర్ జనార్దన్, ఎస్సీ సెల్ పార్లమెంట్ కార్యదర్శి గద్దం శ్రీనివాసులు, కడప బిసిసెల్ కార్యనిర్వాహక కార్యదర్శి రెడ్డయ్య యాదవ్ లు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్రగాయాలు

విశాలాంధ్ర-కొండాపురం: మండలంలోని పి.అనంతపురం -ఏటూరు గ్రామాల మధ్యలో శనివారం ఉదయం రేగడిపల్లె గ్రామ వాలంటీర్ కుమ్మెత రాజశేఖర్ రెడ్డిని ఎదురుగా వస్తున్న కారు ఢీ కొనడంతో తీవ్రగాయాలు అయ్యాయి. అతన్ని వెంటనే తాడిపత్రి ప్రభుత్వ ఆసుపత్రికి అనంతరం మెరుగైన వైద్యం కోసం అనంపురం ఆసుపత్రికి తరలించారు.

బ్రహ్మంగారి సేవలోస్టేట్ ఇన్‌ఫర్‌మేషన్ కమీషనర్

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: ప్రముఖ పుణ్యక్షేత్రమైన వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి సన్నిధిలో ఆంధ్రప్రదేశ్ సమాచార మరియు రైట్ ఇన్‌ఫర్మేషన్ కమీషనర్ కాకర్ల చెన్నారెడ్డి బ్రహ్మంగారిని కుటుంబసహేతంగా దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ మర్యాదలతో మఠం మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి కుంబాభిషేకంతో ప్రత్యేక స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక పూజా కార్యక్రమాలను చేపట్టారు. అనంతరం ఈశ్వరదేవి ఆలయంలో కూడ ప్రత్యేక పూజా కార్యక్రమాలను చేపట్టారు. అనంతరం బ్రహ్మంసాగర్‌ను తిలకించారు. కుటుంబసమేతంగా ఆయన్ని దర్శించుకోవడం పూర్వజన్మ సుకృతం అన్నారు. అనంతరం ఆయన బంధువులతో ముచ్చటించారు. ఈయన వెంట బ్రహ్మంగారి మఠం ఇంచార్జ్ తహసీల్దార్ రమేష్‌రెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ మల్లికార్జున, ఆర్ఐ సతీష్‌కుమార్, బి.మఠం పోలీసులు, శ్యాంసుందర్‌రెడ్డి, నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రణధీర్ నాయక్ కుటుంబానికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ఆంధ్ర ప్రదేశ్ వార్డ్ శానిటేషన్, ఎన్విరాన్మెంట్ కార్యదర్శుల రాష్ట్ర కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజ్ కుమార్, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ ధారా సురేష్ బాబు, సచివాలయ సిబ్బంది కలిసి రణధీర్ నాయక్ కుటుంబానికి ఆర్థిక సాయం అందించారు. శనివారం కడప జిల్లా జాయింట్ కలెక్టర్ సాయి కాంత్ వర్మ చేతులమీదుగా 70,000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని ఇటివల బద్వేలు వార్డు శానిటేషన్, ఎన్విరాన్మెంట్ సెక్రటరీగా పని చేస్తూ ఆత్మహత్య చేసుకున్న రణధీర్ నాయక్ భార్య, వారి తల్లికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాకు ఈ సహకారానికి తోడ్పడిన రాష్ట్ర సచివాలయం ఉద్యోగులందరికీ ధన్యవాదములు తెలియజేస్తూ న్నామన్నారు. ఈ కార్యక్రమంలో కడప జిల్లా గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల ఫెడరేషన్ అధ్యక్షులు హీరామియ్య, సచివాలయ ఉద్యోగులు మస్తాన్, గుంటూరు దుర్గారావు, అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ వినియోగదారుల సమస్య పరిష్కారానికి కృషి

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆర్.చంద్రశేఖ ర్‌రెడ్డి అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఒంటిమిట్టలో స్థానిక ఫారెస్టు గెస్టుహౌస్‌లో సోమవారం ఒంటిమిట్ట, నందలూరు, సిద్దవటం మండలాలకు సంబంధించి ప్రత్యేక విద్యుత్ అదాలత్ ఉంటుందని ఈ కార్యక్రమాన్ని మూడు మండలాల విద్యుత్ వినియోగదారులు సద్వినియోగం చేసుకొని వారి సమస్యలకు పరిష్కారం చూసుకోవాలని మీ సమస్యలుంటే వ్రాతపూర్వకంగా ఫిర్యాదులు చేసుకోవచ్చన్నారు. సోమవారం ఉదయం 11.30గంటల నుండి 1.30 గంటల మధ్యలో అదాలత్ నిర్వహిస్తామని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

విశాలాంధ్ర
వైఎస్ఆర్ కడప జిల్లా

రాష్ట్రస్థాయి క్రీడల్లో గెలుపొందిన ఉద్యోగులకు కలెక్టర్ ప్రశంసలు

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : 6వ రాష్ట్ర స్థాయి రెవెన్యూ క్రీడా పోటీలలో గెలుపొంది విజేతలుగా నిలిచిన జిల్లా రెవెన్యూ క్రీడాకారులను జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు ప్రశంసించారు. రాష్ట్ర స్థాయి రెవెన్యూ క్రీడా పోటీల్లో వివిధ క్రీడా విభాగాల్లో ప్రతిభ కనబరిచి.. విజేతలుగా తిరిగొచ్చిన జిల్లాకు చెందిన పలువురు రెవెన్యూ ఉద్యోగులు శనివారం జిల్లా కలెక్టర్ ను కలిసి వారి విజయోత్సాహాన్ని ఆయనతో పంచుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వారిని అభినందిస్తూ.. వారికి జ్ఞాపికలు, క్రీడా సామగ్రి కిట్ తదితర బహుమతులను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి వారికి ఇష్టమైన క్రీడను ఎంచుకుని క్రీడా పోటీల్లో పాల్గొంటూ మానసిక ఉల్లాసంతో పాటు శారీరక ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపిఆర్ఎస్ఏ ప్రెసిడెంట్ ఆర్.జీవన్ చంద్ర శేఖర్, సెక్రెటరీ పి. అలీఖాన్, ఖోశాధికారి కె.పి. రొనాల్డ్ శామ్యూల్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి చెకుముకి పోటీలకు విద్యార్థులు ఎంపిక

విశాలాంధ్ర - వల్లూరు : జిల్లాస్థాయి చెకుముకి పోటీలకు వివిధ పాఠశాల నుంచి విద్యార్థులు ఎంపికయ్యారు. శుక్రవారం వనరుల కేంద్రంలో నిర్వహించిన జన విజ్ఞాన వేదిక వారు నిర్వహించిన చెకుముకి టాలెంట్ టెస్ట్‌లో మొదటి స్థానం మోడల్ స్కూల్ చెందిన విద్యార్థులు పల్లవి, వెంకట దివ్య, రెహమాన్ రెండవ స్థానంలో గంగాయపల్లి ఉన్నత పాఠశాలకు చెందిన రేణుక, కీర్తన, అఖిల్, మూడో స్థానంలో వల్లూరు ఉన్నత పాఠశాలకు చెందిన యోగేశ్వర్ రెడ్డి, మనోజ్ కుమార్, పవన్ కుమార్, విద్యార్థులు జిల్లా స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ ఎంపికయ్యారు. ఆ పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు మధు, సి.వి సురేంద్ర, వసుంధర విద్యార్థులను అభినందించారు.

సర్పంచులతో సంబంధం లేకుండా వేతనాలు: ఏఐటీయుసీ
గ్రామీణ స్వచ్ఛ సంకల్ప పారిశుధ్య కార్మికులకు కార్పొరేషన్ ద్వారానే వేతనాలివ్వాలి

విశాలాంధ్ర-కడప రూరల్ : జిల్లాలో స్వచ్ఛ క్లాప్ మిత్రులకు ఏడునెలలు నుంచీ తొమ్మిది నెలలు వేతనాలు అందకపోవడంతో పూట గడవడం కష్టంగా మారిందిని తక్షణం సర్పంచులకు సంబంధం లేకుండా విడుదల చేయాలని శనివారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్ రెడ్డి గారికి స్వచ్ఛభారత్ కార్మికుల యూనియన్ గౌరవాధ్యక్షులు కేసి.బాదుల్లా, జిల్లా అధ్యక్షులు పి. వెంకటసుబ్బయ్య, నాయకులు జి.రవిచంద్ర ,పి.చిన్నయ్య ఏఐటియుసి నగర అధ్యక్షులు పి. సుబ్బరాయుడు, ఉపాధ్యక్షులు ఎస్. హుస్సేన్‌లు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ ఆరోగ్యాలను సైతం లెక్క చేయకుండా గ్రామ పరిశుభ్రతే లక్ష్యంగా దుమ్ము, ధూళి, దుర్గంధం మధ్య పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు వేతనాలు సకాలంలో అందించకపోవడంతో "క్లాప్ మిత్ర"ల పరిస్థితి దయనీయంగా మారిందని, కుటుంబపోషణ భారమై తీవ్ర ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. 15 ఆర్థిక సంఘం నిధులు ఇవ్వలేమని కొంతమంది సర్పంచులైతే పనిచేస్తే చేయండి లేకపోతే మానేయండి మిమ్మల్ని ఎవరు నియమించారో వారినే అడగండంటూ చిర్రుబుర్రులాడే పడే పరిస్థితి ఉందన్నారు. కావున సర్పంచులు ప్రమేయం లేకుండా వెంటనే రాష్ట్ర ప్రభుత్వమే జీతాలిచ్చేలా చూడాలని కోరారు.

టిడిపి కేంద్ర కార్యాలయ సమావేశంలో నేతలు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : విజయవాడలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో శనివారం జరిగిన నియోజకవర్గాల బాధ్యుల సమావేశంలో జమ్మలమడుగు అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన ఆ పార్టీ బాధ్యులు చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి, ఎమ్మెల్సీ చదిపిరాళ్ల శివనాథరెడ్డితో పాటు పార్టీ రాష్ట్ర కార్యదర్శి జంబాపురం రమణారెడ్డి, రాయల్‌కిరణ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీరు పార్టీ జిల్లా పర్యవేక్షకులైన మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డితో ప్రత్యేకంగా భేటీ అయి నియోజకవర్గ రాజకీయాలపై చర్చించారు. అంతకుముందు జరిగిన సమావేశంలో పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ప్రభుత్వ వైఫల్యాలను క్షేత్రస్థాయిలో ప్రజల మధ్యకు తీసుకెళ్లి పార్టీ పటిష్టతకు కృషి చేయాలని దిశ నిర్దేశం చేసినట్లు సమాచారం. 'ఇదేం ఖర్మ' పేరిట పార్టీ చేపట్టనున్న కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించినట్లు తెలిసింది. నాయకులు నిత్యం జనం మధ్య ఉండాల్సిన ఆవశ్యకతను చంద్రబాబు గుర్తుచేసినట్లు ఆ పార్టీ వర్గాల సమాచారం.

మళ్లీ ఇందిరమ్మ రాజ్యం కావాలి: తులసిరెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లె: ప్రజలు సుఖశాంతులతో జీవించాలన్నా.. సిరి సంపదలతో తులతూగాలన్నా. పసిడి రాజులతో వర్ధిల్లాలన్నా అన్నిటికీ మించి దేశం, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలన్నా.. మళ్లీ ఇందిరమ్మ రాజ్యం కావాలని పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంటు తులసిరెడ్డి కోరారు. వేంపల్లె కాంగ్రెస్ కార్యాలయంలో శనివారం భారత్ మాజీ ప్రధాని, ఏఐసీసీ మాజీ నాయకురాలు స్వర్గీయ ఇందిరాగాంధీ 105వ జయంతి వేడుకలను ఆ పార్టీ శ్రేణుల నడుమ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం తులసిరెడ్డి మాట్లాడుతూ ఇందిరాగాంధీ సుమారు 7సంవత్సరాల పాటు భారత జాతీయ కాంగ్రెస్ అధ్యక్షురాలిగా పార్టీ పటిష్టతకు ఎనలేని కృషి చేసిందన్నారు. ప్రస్తుతం దేశంలో బీజేపీ, రాష్ట్రంలో వైసీపీ ప్రజాకంటకపాలన సాగిస్తున్నాయని ధ్వజమెత్తారు. ఇందిరమ్మ స్పూర్తితో గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ బాట, ఇందిర జలప్రభ, ఆరోగ్యశ్రీ, ఫీజురీఎంబర్స్‌మెంటు, అమ్మహస్తం ఇలా ఎన్నో పథకాలను అమలు చేశారన్నారు. మళ్లీ ఇందిరమ్మ రాజ్యం రావాలంటే కేంద్రంలోనూ రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ కచ్చితంగా అధికారంలోకి రావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సుబ్రమణ్యం, రామకృష్ణ, చెన్నకేశవ, ధ్రువకుమార్‌రెడ్డి, బద్రి, రాఘవయ్య, రామయ్య, వెంకటేసు, ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఆదర్శ మహిళ :నీలి శ్రీనివాసరావు

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : భారత తొలి మహిళా ప్రధాని ఇందిరా గాంధీ జయంతి కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ కడప జిల్లా శ్రేణులు జిల్లా అధ్యక్షుడు నీలి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఓల్డ్ రిమ్స్ వద్ద గల ఇందిరమ్మ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు నీలి శ్రీనివాసరావు, పిసిసి డెలికేట్ బండి జకరయ్య మాట్లాడారు. భారతరత్న ఇందిరాగాంధీ పేద బడుగు బలహీన వర్గాల కోసం అహర్నిశలు కృషి చేశారన్నారు ప్రభుత్వం చొరవ తీసుకొని ప్రతి ఏటా మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతిని, మొదటి ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూ జయంతిని అన్ని జిల్లాలలో దేశవ్యాప్తంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తిరుమలేష్, జిల్లా మహిళా అధ్యక్షురాలు శ్యామలాదేవి, కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు చెప్పలి పుల్లయ్య, బీసీ సెల్ జిల్లా చైర్మన్ నూకల చిన్న కులయప్ప, బీసీ రాష్ట్ర కోఆర్డినేటర్ శ్రీనివాసులు, మైనార్టీ నగర అధ్యక్షుడు ఆసిఫ్ ఖాన్, ఎస్సీ సెల్ నగర అధ్యక్షుడు ఆనంద్, బీసీ నగర అధ్యక్షుడు వేణుగోపాల్ ,జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రసాద్ గౌడ్, జిల్లా కార్యదర్శి సాదిక్ అలీ, బీసీ నేతలు ఎరికలయ్య, ప్రసాద్ ,సూర్యుడు, అరుణ, అలెక్స్ సురేష్, పాల్గొన్నారు.

పెద్దపసుపలలో హౌసింగ్‌డే కార్యక్రమం

విశాలాంధ్ర- పెద్దముడియం : వై.యస్.ఆర్ జిల్లా పెద్దముడియం మండలం లోని పెద్దపసుపల గ్రామం నందు హౌసింగ్ లేఅవుట్(జగన్న కాలనీ) నందు మండల స్పెషల్ ఆఫీసర్ డా. వెంకటేశ్వర్లు అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో లబ్ధిదారులు జగనన్న కాలనీలలో ఇంటి నిర్మాణం త్వరతగతిన పూర్తి చేయవలసిందిగా లబ్ధిదారులకు సూచించారు. ఈ సమావే శంలో లబ్ధిదారులకు ఎదురవుతున్న సమస్యల గురించి తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.ఈ సమావేశం నందు మండల అభివృద్ధి అధికారి, మండల తాసిల్దార్, హౌసింగ్ ఏఈ, ఏపిఎం, విస్తరణ అధికారి పెద్దముడియం, గ్రామపంచాయతీ సెక్రటరీ, గ్రామ రెవెన్యూ అధికారి, ఇంజనీరింగ్‌అసిస్టెంట్, వాలంటీర్లు మరియు లబ్ధిదారులు పాల్గొనడం జరిగినది.

సీఎం ప్రైజ్ మనీ టోర్నమెంట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - కమలాపురం : స్థానిక సిఎస్ఎస్ఆర్ అండ్ ఎస్ఆర్ఆర్ఎం డిగ్రీ కళాశాల క్రీడా మైదానంలో నియోజకవర్గ సాయి ఏపీ సీఎం ప్రైజ్ మనీ టోర్నమెంట్ను కమలాపురం ఎమ్మెల్యే పి రవి రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. శనివారం జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కమలాపురం నియోజకవర్గ స్థాయి కబాడీ వాలీబాల్, క్రికెట్, బ్యాట్మింటన్ పోటీలు క్రీడాకారుల ఎంపికలు.నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే రవి రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు శరీర ధృడత్వానికి మనసు తాజాగా ఉండటానికి ఆటలు చాలా ఉపయోగపడతాయి తెలిపారు.జగన్ ప్రభుత్వంలో విద్యతోపాటు క్రీడలకు ఎంతో ప్రాముఖ్యత కల్పించారని తెలిపారు. అంతకుముందే ఎమ్మెల్యే కళాశాలలోని ఆవరణం అన్ని విధాల సౌకర్యాలు కలిగి క్రీడా మైదానంతో పాటు పాఠశాల తరగతి గదులు మంచి వాతావరణం కళాశాల కలదని కళాశాల కరస్పాండెంట్ సివి రాజగోపాల్ రెడ్డిని అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ఉత్తమరెడ్డి .మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎస్ సి పుల్లారెడ్డి. జిల్లా వ్యవసాయ సలహా చైర్మన్ ప్రసాద్ రెడ్డి. డిసిసి బ్యాంక్ ఉప చైర్మన్ ఎంవి సుబ్బారెడ్డి .జడ్పిటిసి సుమిత్ర రాజశేఖర్ రెడ్డి నగర వైస్ చైర్మన్ లు మారుజోళ శ్రీనివాసులురెడ్డి, మహమ్మద్ సాదిక్ (నారద బ్రదర్స్), నాయకులు హిదాయత్ (ఎస్ఆర్‌టి) నగర కోఆపరేటివ్ సభ్యుడు ఇర్ఫాన్ భాష, మార్కెట్ యార్డ్ సభ్యుడు మర్రి సుబ్బన్న, వార్డ్ కౌన్సిలర్ చెవ్వా బాలగంగాధర్ రెడ్డి , సిహెచ్ నారాయణరెడ్డి, కుళాయి స్వామి, పిఈటీలు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఉన్నత స్థాయిలో ఎదగడానికి విద్యార్థులకు లక్ష్యం ఉండాలి
ఏపి. కాలేజీల కమిషనర్ పోలా భాస్కర్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : విద్యార్థులు నిరంతరం జ్ఞానం కోసం నిత్యాన్వేషన చేస్తూ ఉన్నత స్థాయికి ఎదగాలని ఏ.పి. కాలేజీల కమిషనర్ పోలా భాస్కర్ తెలిపారు. శనివారం కడప నగరంలోని ప్రభుత్వ పురుషుల కళాశాల, రవీంద్రనాథ్‌ఠాగూర్ ఆడిటోరియంలో అటానమస్ స్టేటస్ వచ్చిన తరువాత తొలిసారిగా పట్టభద్రుల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఏ.పి. కళాశాలల కమిషనర్ పోలా భాస్కర్ మాట్లాడుతూ విద్యార్థి జీవితంలో డిగ్రీ పట్టా అందుకోవడం మరపురాని అనుభూతి అని, ఇది మీ జీవితంలో తొలి అడుగు మాత్రమేనని జీవితంలో మీరు సాధించాల్సిన లక్ష్యాలు ఎన్నో ఉన్నాయని అన్నారు. డిగ్రీ పట్టా అందుకోవడం ఒక దశ అయితే, ఈ పట్టా ద్వారా సమాజంలోకి వెళ్లి సమాజంలో గౌరవ హోదాలో బ్రతుకుతూ, సాటి మనుషులకు మన చేతనైనంత సహాయం చేస్తూ ఉన్నతమైన విలువలు కలిగిన మనిషిగా జీవించాలని ఆయన తెలిపారు. అనంతరం వైవీయు విసి సూర్య కళావతి మాట్లాడుతూ డిగ్రీ పట్టా అందుకొని బాహ్య ప్రపంచంలోకి వచ్చిన విద్యార్థులందరూ బాధ్యతాయుతమైన పౌరులుగా జీవించాలన్నారు. అనంతరం 2020-21 , 2021-22 విద్యా సంవత్సరాలలో డిగ్రీ, పీజీ పూర్తి చేసుకున్న 55 మంది మెరిట్ విద్యార్థులకి బంగారు పతకాలు బహూకరించగా, మిగతా 250 మంది విద్యార్థులకి డిగ్రీ పట్టాలు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో వైవీయూ రిజిస్ట్రార్ విజయ రాఘవ ప్రసాద్, యుజిసి నామినీ ప్రొఫెసర్ కె. అనిల్ కుమార్ సింగ్, ఆర్జేడీ డా. డి.నాగలింగా రెడ్డి, సిపిడిసి మెంబర్లు కె. చిన్నపరెడ్డి, పోతుల వెంకట్రామిరెడ్డి, ప్రధాన అధ్యాపకులు, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

చిన్న సమస్య తలెత్తినా సమాచారం ఇవ్వాలి:డిఎస్పీ

విశాలాంధ్ర - మైలవరం : గ్రామాలలో యే చిన్న సమస్యజరిగిన వెంటనే స్టేషన్ లో యస్ఐ కి సమాచారం ఇవ్వాలని జమ్మలమడుగు డియస్పి నాగరాజు అన్నారు. జిల్లా ఎస్పి అన్బురాజన్ ఆదేశాల మేరకు శనివారం మధ్యాహ్నం మండల కేంద్రమైన మైలవరం లో ఉన్న పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేశారు.స్టేషన్ పరిసరాలు మరియు రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. సిబ్బందికి ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తేవాలని సూచించారు. అనంతరం స్టేషన్ పరిధిలోని గ్రామ సచివాలయం లో పనిచేస్తున్న మహిళ పోలీసులతో ఏర్పాటు చేసిన సమావేశంలో డియస్పి మాట్లాడుతు గ్రామాలలో చిన్న సమస్యలే తరువాత పెద్దవి అవుతాయని కాబట్టి యే సమస్య అయిన యస్ఐ దృష్టికి తేవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జమ్మలమడుగు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకట కొండారెడ్డి, యస్ఐ రామకృష్ణ, స్టేషన్ సిబ్బంది, గ్రామ సచివాలయం మహిళ పోలీసులు పాల్గొన్నారు.

జగనన్న కాలనీలో మౌలిక వసతులు కల్పిస్తాం

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: జగనన్నా కాలనీలో మౌలిక సదుపాయాలను ప్రత్యేకంగా కల్పిస్తామని హౌసింగ్ డీఈ పాండురంగారావు పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని సోమిరెడ్డిపల్లె పంచాయతీ పరిధిలో జగనన్నా కాలనీ మండల అభివృద్ధి అధికారి వెంగమునిరెడ్డితో కలిసి జగనన్నా కాలనీని సందర్శించారు. అనంతరం కాలనీలో జగనన్నా లేఅవుట్‌లో మౌలిక సదుపాయాలపైన లబ్దిదారులతో వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్నా లే అవుట్‌లు ద్వారా మౌలిక సదుపాయాలపైన ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని, వసతి గృహాలు కూడ వేగవంతంగా జరిగేవిధంగా చూడాలని జిల్లా అధికారులకు ఆదేశాలు ఇచ్చారని అందులో భాగంగానే బ్రహ్మంగారి మఠం మండలంలో పర్యటించి లేఅవుట్‌లు పరిశీలన చేపట్టడం జరిగిందని అన్నారు. మౌలిక సదుపాయాలపైన ప్రత్యేకంగా దృష్టి పెట్టి వసతులు కల్పించాలనే లక్ష్యంతోనే ముందుకు పోతున్నారని, లబ్దిదారులు ఇవి దృష్టిలో పెట్టుకోవాలన్నారు. ప్రతి శనివారం అధికారులు కాలనీ సందర్శన ఉంటుందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ వర్క్ ఇన్స్‌పెక్టర్‌లు రామచంద్రయ్య, షరీఫ్, సచివాలయం ఇంజనీర్‌లు స్వాతి, అయూబ్ తదితరులు పాల్గొన్నారు.

రోబోటిక్స్ పై కార్యాశాల

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప శివారులోని కెఎస్ఆర్ఎం ఇంజనీరింగ్ కళాశాలలో ఈసీఈ విభాగం వారి ఆధ్వర్యంలో శనివారం ఇండస్ట్రియల్ రోబోటిక్స్ అనే అంశంపై ఒక రోజు కార్యశాలను నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి (నాని) మాట్లాడుతూ జర్మనీ దేశం రోబోటిక్స్ సీనియర్ నిపుణులు విద్యార్థులకు ఇంటర్న్షిప్ లో బాగంగా ఆన్లైన్ విధానంలోతర్ఫీదు ఇచ్చారని తద్వారా పరిశ్రమ రంగాలలో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు మంచి ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉంటాయనీ తద్వారా రోబోటిక్స్ ఆటోమేషన్ ప్రతి ఒక్కరూ నేర్చుకోవాలని పరిశ్రమలకు ఈ టెక్నాలజీ ఎంతో అవసరమని దేశ, విదేశాలలో మంచి ఉద్యోగ అవకాశాలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రధాన ఆచార్యులు డాక్టర్ విఎస్ఎస్ మూర్తి, ఇసిఈ విభాగాధిపతి డాక్టర్ హేమలత, ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ సునీల్ కుమార్, కళాశాల సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికులను గుర్తించండి
సర్పంచ్ చిత్తా రవి ప్రకాష్ రెడ్డి

విశాలాంధ్ర -పోరుమామిళ్ల : రంగసముద్రం పంచాయతీలో డ్రైనేజీలో అడ్డంకులు ఏర్పడి నిండి పొర్లిపోతున్నాయి, దుర్గంధం ఏర్పడిందన్న స్థానికుల సూచన మేరకు డ్రైనేజీల పూడిక తీయడానికి రంగసముద్రం పారిశుద్ధ కార్మికులు శుభ్రం చేయడానికి ప్రయత్నం చేయగా డ్రైనేజీల నిండా ఖాళీ సీసాలు, వన్ టైం యూస్ ప్లాస్టిక్ కవర్లుతో నిండి ఉండడం అందరూ చూడవచ్చు. ఇది ప్రజల నిర్లక్ష్యం కాదా మీరు చేస్తున్న నిర్వాకానికి బలి అయ్యేది మాత్రం పారిశుద్ధ కార్మికులే. ఆ దుర్గంధంలో పనిచేస్తూ శుభ్రం చేయాల్సిన బాధ్యత వారిదే. ప్రతి పౌరుడు బాధ్యతగా నడుచుకుంటే సమస్యలు చాలా వరకు తగ్గుతాయి. ప్రతి ఒక్కరూ డస్ట్ బిన్లు వాడండి డస్ట్ బిన్లలోని చెత్తను ఉదయం పూట చెత్త తీసుకెళ్ళు వాహనంలో ఇవ్వండి. దయచేసి ప్రతి ఒక్కరు ఈ విషయాన్ని గమనించాలని రంగసముద్రం సర్పంచ్ చిత్తా రవి ప్రకాష్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ డ్రైనేజీల క్లీనింగ్‌లో పాల్గొన్న ప్రతి ఒక్క పారిశుధ్య కార్మికునికి ఆయన ధన్యవాదాలు తెలియజేశారు.

ఆటో డ్రైవర్లు యూనిఫాం ధరించాలి:ఎస్సై

విశాలాంధ్ర- ఒంటిమిట్ట : ఆటో డ్రైవర్లు యూనిఫామ్ తప్పక వేసుకోవాలని అప్పుడే మీకు గుర్తింపు ఉంటుందని ఎస్ఐ మధుసూదన్‌రావు అన్నారు. ఒంటిమిట్టలోని కోదండరామాలయం వద్ద ఆటో కార్మికులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఆటో డ్రైవర్ తప్పక రికార్డు ఉంచుకోవాలని యూనిఫామ్ ధరించాలన్నారు. ఎవరైనా అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడితే మాకు తెలపాలని ఎర్రచందనం, గంజాయి, జూదం, ఇసుక, మట్కా వంటి చేపడితే మాకు తెలిపితే మీ పేర్లు గోప్యంగా ఉంచుతామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ గౌరీనాథ్, పోలీసులు పాల్గొన్నారు.

21న వీరభద్రస్వామి కల్యాణం

విశాలాంధ్ర-అట్లూరు : మండలం లోని కొండూరు గ్రామంలో సుమారు 500ఏళ్ళ పైబడి ప్రతిష్టించబడిన భక్తులచే పూజించబడుతున్న కొండూరు శ్రీ వీరభద్రస్వామిదేవస్థానం నందు కార్తీకమాసం సందర్భంగా 21న కల్యాణం వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. కావున భక్తులు కల్యాణోత్సవంలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామి కృపకు పాత్రులు కావాలని కోరారు. సోమవారం ఉదయం 9 గంటల నుంచి సంప్రోక్షణ, గణపతి పూజ, వార్షికోత్సవం, పంచామృతాభిషేకం, అలంకరణ తదితర కార్యక్రమాలు జరుగుతా యన్నారు. అనంతరం భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశామన్నారు. కీ.శే.కొత్తమద్ది సుబ్బయ్య గారి ధర్మపత్ని కీ.శే.కొత్తమద్ది లక్ష్మీదేవి జ్ఞాపకార్థం వారి కుమారులైన సత్యనారాయణ, కృష్ణమూర్తి నాగరాజు, వీరకుమార్, శివరాం ప్రసాద్ కడపకు చెందిన వారు కల్యాణోత్సవం నిర్వహిస్తున్నట్లు కొత్తమద్ది పవన్‌కుమార్ తెలిపారు.

ప్రతి రైతు ఈ పంట, ఈకేవైసీ నమోదు చేసుకోవాలి

విశాలాంధ్ర- కలసపాడు : మండలంలోని ప్రతి రైతు ప్రభుత్వం నుండి వ్యవసాయ పంటలను ఈక్రాప్ ఈ కేవైసీ, నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలని కలసపాడు మండల సచివాలయం వ్యవసాయ అధికారి సురేష్ రెడ్డి శనివారం విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో పంటలను సమీప రైతు భరోసా కేంద్రాలలో గ్రామ వ్యవసాయ సహాయకుల ద్వారా రైతులందరూ ఇ పంట ద్వారా తమ పంటల వివరాలను నమోదు చేసుకోవాల్సిన అవసరం ఉందని, అదేవిధంగా పీఎం కిసాన్, రైతు భరోసాలకు సంబంధించి వచ్చే నగదు రైతు ఖాతాలో జమ కావాలంటే తప్పనిసరిగా సమీప మీ సేవ కేంద్రాలలో ఈ కేవైసీ తప్పనిసరిగా చేసుకోవాలని, అదేవిధంగా ఈ క్రాప్ నమోదు వల్ల పంట రుణాలు ప్రకృతి వైపరీతంగా రైతుకు జరిగే నష్టాలకు ప్రభుత్వం ద్వారా సహాయం అందాలంటే ప్రతి రైతు వ్యవసాయ పరమైన ఎలాంటి విపత్తుల ద్వార నష్టం జరిగిన, పరిహారం పొందాలంటే వ్యవసాయ అధికారులు చెప్పే విధానాన్ని తప్పనిసరిగా పాటించాలని అభివృద్ధి సాధించాలని రైతులకు ఆయన పిలుపునిచ్చారు.

రహదారికి మరమ్మతులు చేపట్టిన సర్పంచ్

విశాలాంధ్ర -పోరుమామిళ్ల : పోరుమామిళ్ల చెరువు కట్టపై వెలసిన బైరవ స్వామి గుడి దగ్గర భైరవుని తిప్పనందు ఆదివారం జరగబోవు వనభోజన కార్యక్రమానికి వచ్చే ప్రజలందరూ సులభంగా వచ్చి పవిత్రమైన భైరవ స్వామిని దర్శించుకుని కార్తీక వనభోజనాలలో పాల్గొనడం కోసం సర్పంచ్ యనమల సుధాకర్ గత నాలుగు రోజుల నుండి చెరువు కట్టమీద స్థలాన్ని శుభ్రపరచి అదే విధంగా ప్రజలు ప్రయాణించేందుకు రోడ్డుపై ఉన్న గుంతలను పూడ్చేందుకు రోలర్ సహాయంతో గుంతలు పూడ్చడమే కాకుండా రోడ్డు ఇరువైపుల ఉన్న కంప చెట్లను తొలగించారు.

ఆర్టీపీపీలో కాంట్రాక్టు కార్మికుల ధర్నా

విశాలాంధ్ర-యర్రగుంట్ల : ఇక్కడికి సమీపం లోని రాయలసీమ థర్మల్ విద్యుత్ కేంద్రంలో (ఆర్టీపీపీ) శనివారం కాంట్రాక్టు కార్మికులు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రాంతీయ జేపీసీ ఆధ్వర్యంలో జరిగిన ఈ ధర్నాలో నెల్లూరు జిల్లా నుండి ఆర్టీపీపీకి బదిలీపై కార్మికులను పంపడం దారుణమన్నారు. ఇక్కడి కాంట్రాక్టు కార్మికులు ఎన్నో ఏళ్లుగా చాలీచాలని వేతనాలతో జీవనం కొనసాగిస్తున్నప్పటికీ పర్మనెంట్ చేయని ప్రభుత్వం అక్కడి కార్మికులను రెగ్యులర్ చేస్తూ ఇక్కడికి పంపడం శోచనీయమన్నారు. ఈ కార్యక్రమంలో జేపీసీ నేతలతో పాటు కాంట్రాక్టు కార్మికులు పాల్గొన్నారు.

విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు

విశాలాంధ్ర-ఖాజీపేట : నిత్య జీవితంలో సైన్స్ ఉపయోగం ఎంతో ఉందని వక్తలు పేర్కొన్నారు. మైదుకూరులోని స్థానిక జడ్పీ హైస్కూల్‌లో చెకుముకి సంబరాలు నిర్వహించారు. మండలంలోని పాఠశాల విద్యార్థులకు సైన్స్‌టాలెంట్ టెస్ట్ పోటీలు నిర్వహించారు. ఇంగ్లీష్ మీడియంలో పట్టణంలోని శాంతినికేతన్ హైస్కూల్ తెలుగు మీడియంలో జడ్పీ హైస్కూల్ విద్యార్థులు ప్రథమస్థానంలో నిలిచారు. వీరికి బహుమతులు అందజేసిన నిర్వాహకులు విజేతలు జిల్లాస్థాయి పోటీలకు హాజరవుతారన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం బాలగంగాధర్, ఉపాధ్యాయులు సూర్యనారాయణ, సత్యనారాయణ రెడ్డి, జనవిజ్ఞానవేదిక మండల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆలయ ప్రతిష్ట ఆరాధన

విశాలాంధ్ర - కమలాపురం : స్థానిక సిఎస్ఐ పట్టణ చర్చి మూడవ వార్షికోత్సవ సందర్భంగా ఆ చర్చి ఫాదర్ పి ఐ భరత్ హెరాల్డ్ ఆధ్వర్యంలో ఘనస్వాగతం ఏర్పాటు చేశారు. కడప - కమలాపురం ప్రధాన రహదారి నుండి ప్రత్యేక వాహనంపై రాయలసీమ దక్షిణ పీఠాధిపతులు పి ఐజాక్ వరప్రసాద్‌తో పాటు మహిళ ప్రెసిడెంట్ పి భారతిలు ఘన స్వాగతంతో చర్చి వరకు స్వాగతం పలికారు. అనంతరం ఆలయ ప్రతిష్ట ఆరాధన తో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చర్చి గురువులు సంఘం సభ్యులు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

ఘనంగా చెకుముకి పోటీలు

విశాలాంధ్ర-దువ్వూరు : మండల పరిధిలోని పుల్లారెడ్డిపేట శ్రీ శ్రీనివాస జూనియర్ కాలేజీ మండల స్థాయి చెకుముకి పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో గుడిపా డుకు చెందిన శంకరాచార్య పాఠశాల ఇంగ్లీషు మీడియం విద్యార్థులు ప్రథమ స్థానం, మాచనపల్లె జెడ్పీ హైస్కూల్కు చెందిన విద్యార్థులు తెలుగుమీడి యంలో ప్రథమ స్థానంలో నిలిచారు. వీరందరూ జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దేవ మణి, రాకేష్, స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

ఆధార్ కేంద్రం ఏర్పాటు

విశాలాంధ్ర-వీరపునాయునిపల్లె : వీరపునాయునిపల్లె సచివాల యంలో శనివారం ఆధార్ అప్డేట్ కేంద్రంను ఉదయం 10 గంటలనుంచి సాయంత్రం 5 గంటల వరకు ఏర్పాటు చేసినట్లు పంచాయతీ కార్య దర్శి నాగభూషన్ రెడ్డి తెలిపారు. మండల ప్రజలు ఆధార్ మార్పులు చేర్పులు, కొత్త ఆధార్ కార్డుకు నమోదు చేసుకోవ చ్చునన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ధీరవనిత ఇందిర:జడ్పీటీసీ

విశాలాంధ్ర-యర్రగుంట్ల : జాతీయ 55వ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకొని స్థానిక గ్రంథాలయం ఆధ్వర్యంలో జరిగిన పోటీలలో విజేతలైన విద్యార్థులకు శనివారం జడ్పీటీసీ సభ్యులు తమ్మిశెట్టి బాలయ్య బహుమతులను ప్రదానం చేశారు. గ్రంథాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో తొలుత దివంగత ప్రధాని ఇందిరాగాంధీ చిత్రపటానికి బాలయ్య పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. విద్యార్థినీ విద్యార్థులు ఇందిరాగాంధీ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని ఉద్బోధించారు. దేశ రాజకీయాలలో మహిళా నేతగా ప్రపంచ ఖ్యాతి గడించిన వనిత ఇందిరాగాంధీ అని ఆయన వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి సుబ్బారావుతో పాటు గ్రంథాలయ రికార్డు అసిస్టెంట్ ఉమాదేవి, మహిళా పోలీసులు, ప్రభుత్వ ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతుల ప్రదానం

విశాలాంధ్ర- పులివెందుల: సింహాద్రిపురం గ్రంథాలయంలో శనివారం గ్రంథాలయ వారోత్సవ పోటీల విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకుని లైబ్రేరియన్ వరలక్ష్మి ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వం, చిత్రలేఖనం పోటీలు ఏర్పాటు చేశారు. ఈ నెల 14వ బాలల దినోత్సవం సందర్భంగా ప్రారంభమైన వారోత్సవాలు శనివారం ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా విజేతలకు బహుమతులను అందజేశారు. గ్రంథాలయ వారోత్సవాలకు సహకరించిన ప్రతి ఒక్కరికీ వరలక్ష్మి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామసుబ్బారెడ్డి, జూనియర్ అసిస్టెంటు పుష్పవేణి, మహిళా పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

గోవింద స్వాములు తిరుమల పాదయాత్ర

విశాలాంధ్ర -కడప కార్పొరేషన్ : ఎంతో భక్తి శ్రద్ధలతో నియమ నిష్ఠలతో గోవింద మాల ధరించిన డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి, వైఎస్ఆర్సిపి మహిళా నగర అధ్యక్షురాలు వెంకట సుబ్బమ్మ, భాస్కర్ రెడ్డి, గరుడాద్రి, మనోజ్ కుమార్ ల తిరుమలకు పాదయాత్ర దిగ్విజయంగా జరగాలని వారి వెంట కొంత దూరం పాదయాత్రలో పాల్గొన్న 33, 34, 35 డివిజన్లో కార్పొరేటర్లు షంషీర్, గౌస్ బాషా (చాక్లెట్), అలీ అక్బర్ లు అలాగే వారికి ఆ వెంకటేశ్వర స్వామి దివ్య ఆశీస్సులు వారికి నిండుగా ఉండాలని కోరారు. అలాగే వారి వెంట వెంట పాదయాత్రలో పోయేవారికి ఆ వెంకటేశ్వర స్వామి చల్లని దీవెనలు ఉండాలని కోరారు.

విశాలాంధ్ర

అన్నమయ్య జిల్లా

వైద్యవిధానాలద్వారా సంపూర్ణ ఆరోగ్యాన్ని పెంపొందించుతుంది:జెసి

విశాలాంధ్ర-పీలేరు: 5వ అంతర్జాతీయ నాచురోపతి దినోత్సవము సందర్భంగా అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి కలెక్టరేట్ లో జాయింట్ కలెక్టర్ తమీమ్ అన్సారీ చేతులమీదుగా బ్యానర్ ఆవిష్కరణ జరిగినది. నాచురోపతి(ప్రకృతివైద్యం)వైద్యవిధానాలద్వారా సంపూర్ణ ఆరోగ్యాన్ని పెంపొందించే విధంగా ప్రజలలో చైతన్యం తీసుకువచ్చే విధంగా నాచురోపతి వారోత్సవాలు జరుపుతున్నట్లుగా షీసంస్థ నిర్వాహకులు డా.పి.వి.యెస్.లక్ష్మీ.డా.రాయల సుధాకర్రాయలు తెలిపారు. ఈకార్యక్రమంలో అన్నమయ్య జిల్లాడి. ఎం.అండ్హెచ్.ఓ.డా. కొండయ్య, డి.సి.హెచ్.యెస్.డా.చంద్రశేఖర్,డిస్ట్రిక్ట్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ సీతారామిరెడ్డి, ఆర్.టి.సి. ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ జగదీష్ పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రంను తనిఖీచేసిన స్త్రీశిశుసంక్షేమస్టాండింగ్ కమిటీ జిల్లా డైరెక్టర్

విశాలాంధ్ర-పీలేరు: -అంగన్వాడీ కేంద్రంనుస్త్రీశిశుసంక్షేమస్టాండింగ్ కమిటీజిల్లా డైరెక్టర్,జిల్లా కో- ఆప్షన్ సభ్యులు షఫీతనిఖీచేశారు. పీలేరు లోని శ్రీనాధపురం కాలనీ అంగన్వాడీ కేంద్రం తనిఖీ నిర్వహించన అనంతరం ఆయన మాటలాడుతు సౌకర్యాలు మెరుగు పరుచుటకు తగు నిధులు మంజూరు చేయిస్తామని తెలిపారు.పది రోజులలో పిల్లలకు కావాల్సిన సౌకర్యల కొరకు జిల్లా పరిషత్ దృష్టికి తీసుకెళ్తామని స్త్రీ శిశు శంక్షేమం స్టాండింగ్ కమిటీ జిల్లా డైరెక్టర, జిల్లా కో ఆప్షన్ సభ్యులు షఫీ తెలిపారు.

రైతు నేస్తం అవార్డుకి ఎంపికైన సూరం శ్రీదేవి

విశాలాంధ్ర-రామాపురం : రైతు నేస్తం పురస్కారం 2022 సంవత్సరానికి అన్నమయ్య జిల్లా తరపున ప్రకృతి సేద్య మహిళా సూరం శ్రీదేవి రైతు నేస్తం అవార్డుకు ఎంపికైనట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2021 వ సంవత్సరంలో కూడా రైతు నేస్తం అవార్డు తనకు వచ్చిందని ఇదే కాకుండా అనేక పురస్కారాలు వచ్చాయన్నారు. ప్రతిభ కనబరిచిన ముప్పారపు ఫౌండేషన్ వారు గుర్తించి రైతు నేస్తం అవార్డును ఎంపిక చేసినట్లు ఆమె తెలిపారు. భారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ఈ అవార్డును ఇవ్వనున్నట్లు ఆమె తెలిపారు. తనుకు ఈ దక్కడం పట్ల హర్షం ఆమె వ్యక్తం చేశారు.

వెంకటేశ్వర స్వామి ఆలయానికి విరాళం

విశాలాంధ్ర - సుండుపల్లె : శ్రీ వెంకటేశ్వర స్వామి నూతన ఆలయ నిర్మాణానికి రాజంపేట నియోజకవర్గ వైసీపీ నాయకులు యర్రపురెడ్డి అజయ్ రెడ్డి రూ.10 లక్షల రూపాయలు విరాళంగా అందజేశారు. సుండుపల్లి మండల కేంద్రానికి సమీపంలోని ఏటిగడ్డ రాచపల్లి సమీపంలో వెంకన్న ఆలయ నిర్మాణానికి గ్రామస్తులు భూమిపూజ చేశారు. ఆలయ నిర్మాణం కోసం రూ.10లక్షలు అందజేయడం అజయ్ రెడ్డి ఔదార్యానికి నిదర్శనమని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఆ ఏడుకొండల వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా తమ కుటుంబానికి ఉంటాయన్నారు. దాత అజయ్ రెడ్డి మాట్లాడుతూ మండల ప్రజలందరికీ మంచి జరగాలని గ్రామస్తులు ఆలయం నిర్మించడం సంతోషం దాయకం అన్నారు. మండల కేంద్రానికి సమీపంలో వెంకటేశ్వర స్వామి ఆలయం ఉంటే వెంకటేశ్వర స్వామి దర్శనం చేసుకునేందుకు అందరికీ వీలుగా ఉంటుందన్నారు. ప్రజలందరికీ మంచి జరగాలని, మండల ప్రజలు, రైతులు ఆయురారోగ్యాలతో పాడిపంటలతో తులతూగాలని మనసులో స్మరించుకొని ఆర్థిక సాయం చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మిన్నంరెడ్డి గంగిరెడ్డి, మిన్నంరెడ్డి మౌర్యరెడ్డి, ఆలయ కమిటీ మెంబర్లు గంగరాజు, రెడ్డయ్యరాజు, పెద్దబలిజపల్లి గ్రామస్తులు, ఏటిగడ్డరాచపల్లి గ్రామస్తులు, గోవింద భక్తులు పాల్గొన్నారు.

విద్యార్థులు గ్రంథాలయాలకు వెళ్లడం అలవాటు చేసుకోవాలి

విశాలాంధ్ర-రామాపురం : గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని వాటిని ప్రతి విద్యార్థి వినియోగించుకోవాలని మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్ రెడ్డి అన్నారు. ఆయన శనివారం రామాపురం మండలం సుద్దమల్ల గ్రామం ఓబుల్‌రెడ్డి గారిపల్లెలోని పాఠశాలలో గ్రంథాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి మోహన్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చిన్నతనం నుండి గ్రంథాలయాలకు పోవడం అలవాటు చేసుకోవాలని దానివల్ల తమ జ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చు అన్నారు. కాంపిటీషన్ ఎగ్జామ్స్ సంబంధించిన పుస్తకాలు అందుబాటులో ఉంటాయనీ ఆయన చెప్పారు. గతంలో సెల్ఫోన్లు లేని సమయంలో చాలామంది గ్రంథాలయాలు వినియోగించుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించారని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి సూర్యనారాయణరెడ్డి, మండల విద్యాశాఖ కార్యాలయ సిబ్బంది ఫల్గుణరెడ్డి

ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్:స్థానిక గవర్నమెంట్ డైట్ కళాశాల నందు 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు చివరి రోజు కావడంతో ఘనంగా ముగింపు ఉత్సవాలు నిర్వహించారు శనివారం గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్సై రఫీ హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయాల ద్వారా ఎన్నో సామాజిక ఆర్థిక పరిపాలన విధానం అంశాలను తెలుసుకోవచ్చన్నారు విద్యార్థులే కాకుండా గ్రంథాలయాలకు ప్రజలు కూడా వచ్చి పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్నారు అనంతరం డైట్ కళాశాల ప్రిన్సిపాల్ శివ భాస్కర్ గ్రంథాలయ అధికారి జయభారత్ రెడ్డి మాట్లాడుతూ గ్రంథాలయాల యొక్క ఆవశ్యకతను వివరించారు ప్రశాంతతతో పాటు జ్ఞానం కూడా పెంపొందుతుంది అన్నారు అనంతరం గ్రంథాలయంలో వివిధ రకాల వ్యాసరచన వకృత్వ డ్రాయింగ్ పెయింటింగ్ మరియు ముగ్గుల పోటీలలో గెలుపొందిన విద్యార్థని విద్యార్థులకు బహుమతులు అందించారు ఈ కార్యక్రమంలో నోటా జిల్లా అధ్యక్షులు హాసిమ్ డైట్ కళాశాల అధ్యాపకులు శ్రీదేవి అసాదుల్లా స్వామి పలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం తెస్తాం:మడింపల్లి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్:టీడీపీ నాయకులంతా ఐక్యంగా సమిష్టి కృషితో శ్రమించి తెలుగుదేశం పార్టీని రాయచోటి నియోజకవర్గంలో పూర్వ వైభవం తీసుకువస్తామని రాష్ట్ర టీడీపీ అధ్యక్షుడు కింజారపు అచ్చెన్నాయుడితో మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి భేటీ అయ్యారు. శనివారం విజయవాడలోని అచ్చెన్నాయుడి స్వగృహంలో రామ్ ప్రసాద్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కొనసాగిన భేటీలో రాయచోటి నియోజకవర్గంలోని తాజా రాజకీయ పరిస్థితులపై సుదీర్ఘ చర్చ సాగింది. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ, రాష్ట్ర ప్రజలకు, ముఖ్యంగా ముస్లిం మైనారిటీలకు చేసిన అబద్ధపు హామీలు, జగన్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ, అనునిత్యం ప్రజా సమస్యలపై పోరాడుతూ ప్రజలకు అండగా నిలబడే నాయకులను తెలుగుదేశం పార్టీ గుర్తిస్తుందని రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు సూచించారు.

అభివృద్ధి పథంలో అమలేపల్లి

విశాలాంధ్ర-గుర్రంకొండ: మండలంలోని ఆమిలేపల్లి పంచాయతీ గత సంవత్సరము నుంచి అభివృద్ధి పథంలో దూసుకు వెళ్లడం గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తపరుస్తున్నారు గత ఆరు నెలల క్రితం శ్రీనివాసపురంలో సిమెంట్ రోడ్లు డ్రైనేజీలు పూర్తి అవ్వడం ఎగువ అమ్మిలేపల్లి దారికి ఇరువైపులా అందమైన చెట్లతో నాటడం గడప గడప కార్యక్రమంలో ఎమ్మెల్యే రామచంద్రారెడ్డి గ్రామంలో పర్యటించేటప్పుడు వివిధ పనులు గుర్తించి అందులో భాగంగానే 20 లక్షలు ఎంపి నిధులు కేటాయించడంతో మండల ప్రత్యేక ఆహ్వానితుడు యోగేంద్ర వాటిని శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తానని అలాగే సమస్యలను ఎంపీ ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించుతానని తెలిపారు ఈ కార్యక్రమంలో సచివాల సిబ్బంది వైఎస్ఆర్సిపి నాయకులు పలి పాల్గొన్నారు

ముఖ్యమంత్రి పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు చేయండి:కలెక్టర్

- సమీక్షలో జిల్లా అధికారులను ఆదేశించిన కలెక్టర్ పి.ఎస్.గిరీషా

విశాలాంధ్ర - మదనపల్లె : ఈ నెల 25వ తేదీ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన్ రెడ్డి జగనన్న విద్యా దీవెన నాలుగో విడత కార్యక్రమానికి అన్నమయ్య జిల్లా మదనపల్లెకు వస్తున్న నేపథ్యంలో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ గిరీష ఆదేశించారు. శనివారం మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయంలో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి మదనపల్లి రాకపై జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జగనన్న విద్యా దీవెన నాలుగో విడత పథకం ప్రారంభోత్సవానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ నెల 25 తేదీన అన్నమయ్య జిల్లా మదనపల్లె వస్తున్నందున ఏ ఒక్క చిన్నపొరపాటు జరగకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ మేరకు సంబంధిత ఏర్పాట్లు వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.హెలిప్యాడ్ నుండి సీఎం వెళ్లే రహదారి పొడవునా ప్రతి 100 మీటర్లకు ఒక అధికారిని నియమించి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించేలా చర్యలు తీసుకోవాలన్నారు.సీఎం పర్యటన సందర్భంగా ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖల అధికారులు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఆయా శాఖల పరిధిలో వారికి కేటాయించిన విధులను సక్రమంగా నిర్వర్తించాలన్నారు. హెలిప్యాడ్, బారికేడ్లు, అగ్ని మాపక వాహనం ఏర్పాటు,భద్రతా సౌకర్యం, పార్కింగ్, ప్రోటోకాల్, సేఫ్ రూమ్ సౌకర్యం,విద్యుత్ సరఫరా,పరిశుభ్రత, తాగునీటి సౌకర్యం కల్పన తదితర అన్ని రకాల ఏర్పాట్లు సక్రమంగా చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఎక్కడ ఎటువంటి తప్పులు దొర్లకుండా ముందస్తుగా అన్ని చర్యలు చేపట్టాలన్నారు.విద్యుత్ సరఫరా అంతరాయం కలిగితే వెంటనే జనరేటర్ ద్వారా విద్యుత్ సౌకర్యం కల్పించాలన్నారు.ముఖ్యమంత్రి పర్యటనలో జెడ్ ప్లస్ గట్టి బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు,ట్రాఫిక్ అంత రాయం లేకుండా చూడాలని పోలీసులను ఆదేశించారు. టీములుగా ఏర్పడి అంబులెన్స్ వాహనాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ముఖ్యమంత్రి కార్యక్రమాల సమన్వయ కర్త మరియు ఎమ్మెల్సీ తలసిల రఘురాం మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటనను అందరం కలిసికట్టుగా పనిచేసి విజయవంతం చేద్దామన్నారు. సభ హాజరయ్యే విద్యార్థులు, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు.ఈ సమీక్షలో జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు,జాయింట్ కలెక్టర్ తమీమ్ అన్సారీయా,తంబళ్లపల్లి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారక నాథరెడ్డి,పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్ర రెడ్డి,చిత్తూరు జిల్లా పరిషత్ చైర్మన్ జి.శ్రీనివాసులు,మదనపల్లి మున్సిపల్ చైర్మన్ మనూజ రెడ్డి, ఏపీఎండీసీ చైర్ పర్సన్ షమీం అస్లం,అడిషనల్ ఎస్పీ, ఆర్డీఓలు, ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, పాల్గొన్నారు.

ప్రజాబలం తగ్గిందని సహనం కోల్పోతున్న చంద్రబాబు:శ్రీకాంత్ రెడ్డి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్:రాజకీయాల చివరిదశలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు ప్రజాబలం తగ్గి సహనం కోల్పోతున్నారని వైఎస్ఆర్ సిపి రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడు వాడుతున్న బాష గానీ,రెచ్చగొడుతున్న విధానాలును చూసినప్పుడు ముఖ్యమంత్రి జగన్‌పై వాడుతున్న పదజాలం చూస్తుంటే తాను సహనం కోల్పోయే విధంగా ప్రవర్తిస్తూ,తాజా రాజకీయ పతనం చివరి స్థాయికి చేరుకున్నట్లుగా తెలుస్తోందన్నారు.సుదీర్ఘ అనుభవం ఉందనే చెప్పుకునే చంద్రబాబు ఒక ప్రాంత వాసులను రెచ్చగొట్టే విధంగా , ప్రజలందరి మనోభావాలను గౌరవించకుండా మాట్లాడుచుండడం మంచి పద్ధతి కాదన్నారు. ప్రజాస్వామ్యంలో న్యాయంగా ఇవ్వాల్సిన అంశాన్ని చంద్రబాబు నాయుడు అడ్డుకుంటున్నారన్న ఉద్దేశ్యంతో నిరసన తెలిపితే దాన్ని జీర్ణించుకోలేక తాను చేసిన అన్యాయాన్ని సరిదిద్దుకుంటా నని చెప్పాల్సిన ఆ పెద్దమనిషి సహనం కోల్పోయి దారుణాతి దారుణంగా మాట్లాడడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నా మన్నారు. పద్దతులు మార్చుకోక పోతే తీవ్ర పరిణామాలును ఎదుర్కోవలసి వస్తుందని ఆయన హెచ్చరించారు. త్వరలో రాయచోటి లో కూడా కర్నూలు లో హైకోర్టు ఏర్పాటుకు మద్దతుగా పెద్దయెత్తున ర్యాలీని చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. రాజకీయాలు సహనంతో చేయాలి కానీ, ప్రజల మద్దతు కూడగట్టుకోవాలనే కానీ,నేను రౌడీని, గూండానని మాట్లాడితే ప్రజలనుంచి గుణపాఠం తప్పదని ఆయన హెచ్చరించారు.

ముగిసిన జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర - కురబలకోట : 55 జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు కార్యక్రమం శనివారం కురబలకోట గ్రంథాలయము నందు అట్టహాసంగా జరిగింది.ఇందులో భాగంగా విద్యార్థులకు వివిధ రకాల ఆటల పోటీలు,వ్యాసరచన పోటీలు విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్బంగా పంచాయతీ సర్పంచ్ ఎస్.సుజాత మరియు పంచాయతీ సెక్రటరీ . శేషగిరి కుమార్,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు కె.రామకృష్ణ,పీహెచ్ ప్రసాద్ మరియు విద్యార్థులు పాల్గోన్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ విద్యార్థులు పుస్తక పఠనం అలవాటు చేసు కోవాలని, గ్రంథాలయాల్లోని పుస్తకాలను చదివి తమ విజ్ఞానాన్ని పెంచుకోవాలని కోరారు.అనంతరం పంచాయతీ సెక్రటరీ కె.శేషగిరి కుమార్ మాట్లాడుతు గ్రంథాలయం ఒక పుస్తక భాండాగారం,విజ్ఞానం అనంతమైనది,కష్టపడి చదివి మంచి పౌరులుగా ఎదగాలని కోరారు.అదేవిధంగా ఉపాధ్యా యులు కె.రామకృష్ణ,పీహెచ్ ప్రసాద్ మాట్లాడుతూ పిల్లలందురూ తమ గ్రంథాలయానికి వచ్చి పుస్తక పఠనం గావించి విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని కోరారు. అనంతరం గ్రంథాలయ అధికారి బి.చంద్రశేఖర్ నాయర్ మరియు సి.శివప్రసాద్ పద్మావతమ్మ,కనకరాజు విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు.

ఉచిత నేత్ర వైద్య శిబిరం

విశాలాంధ్ర-చిట్వేలి : మండలంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ముక్కా రూపా నంద రెడ్డి చారిటబుల్ ట్రస్టు ముక్కా సాయి వికాస్ రెడ్డి శ్రీ వెంకటేశ్వర్ల అరవింద కంటి ఆసుపత్రి తిరుపతి జిల్లా అందత్వ నివారణ సంస్థ అన్నమయ్య జిల్లా సంయుక్తంగా నిర్వహిస్తున్న ఉచిత నేత్ర వైద్య శిబిరం ఆదివారం ఉదయం 9నుండి 1గంట వరకు నిర్వహించడం జరుగుతుందనీ నిర్వాహకులు సాయి వికాస్ రెడ్డి తెలియజేశారు. ఈ శిబిరాన్ని కంటి సమస్యలు ఉన్న ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు.

డిసెంబరులో జగనన్న క్రీడా క్రీడాపోటీలు:ఎంపిపి



విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లె : లక్కిరెడ్డిపల్లె మండలంలో డిసెంబర్ నెలలో ప్రభుత్వ విప్ రాయచోటి ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి ఆదేశాల మేరకు జగనన్న క్రీడా స్ఫూర్తి పేరుతో క్రీడలు పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి అన్నారు. శనివారం ఆయన సంబంధిత ఈవోపీఆర్డీ ఆర్పీ పట్నాయక్, మండల విద్యాశాఖ అధికారి చక్రేనాయక్, ఇతర అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం జగనన్న క్రీడా స్ఫూర్తి పేరుతో క్రికెట్, పరుగు పందెం, బాల్ బ్యాడ్మింటన్, టెన్నిస్, త్రో బాల్, ఇతర క్రీడ ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ సమరసింహారెడ్డి, సర్పంచ్‌లు వెంకటనారాయణ రెడ్డి, నాగిరెడ్డి, ఎంపీటీసీలు లక్ష్మీనారాయణ, శంకర్ నాయుడు, పిఈటిలు పాల్గొన్నారు.

పాదయాత్రకు ఘన స్వాగతం

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ అకెపాటి అమర్నాథ్ రెడ్డి చేపట్టిన 20వ తిరుమల మహాపాదయాత్ర గోవింద నామస్మరణలతో పాదయాత్ర కు వైసిపి స్టేట్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ ముప్పాల హెమనవర్మ, ఏపీ టూరిజం డైరెక్టర్ వత్తలూరు సాయికిశోర్‌రెడ్డి, విపిఆర్ కంద్రిక ప్రాథ మిక సహకార సొసైటీ చైర్మన్ కొండూరు సుదర్శన్ రాజు, జడ్పిటిసి పాలెంకోట రత్నమ్మ, ఎంపిటిసి బండారు మల్లికార్జున, వైసీపీ నాయకులు కంపరాజు నాగేంద్రరాజు, గిరిజన నాయకులు చంద్రయ్య తదితరులు శనివారం మగంపేట వద్ద ఘన స్వాగతం పలికారు.

గంథాలయాలు ఆధునిక విజ్ఞాన కేంద్రాలు

విశాలాంధ్ర-గాలివీడు : గ్రంథాలయాలు ఆధునిక విజ్ఞాన కేంద్రాలుగా ఉపయోగపడుతున్నాయని మండల వైస్ ఎంపీపీ మిట్టపల్లి యధుభూషణ్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలోని స్థానిక గ్రంథాలయంలో గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయాల ద్వారా అనేకమైన సామాజిక ఆర్థిక పరిపాలన విధానమైన అంశాలను తెలుసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ప్రజలు పాల్గొన్నారు.

సకాలంలో రుణాలు చెల్లించాలి

విశాలాంధ్ర -వీరబల్లి : రుణాలు సకాలంలో చెల్లించుకోవాలని లేకుంటే రైతులపై అదరపు వారం పడుతుందని ఎంపీపీ రాజేంద్రనాథ్ రెడ్డి అన్నారు శనివారం మట్టి పంచాయతీ పెద్దూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 69వ అఖిలభారత సహకార వారసువాల్లో భాగంగా లబ్ధిదారులకు సమావేశం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథులుగా సహకార బ్యాంకు మేనేజర్ ముంతాజ్ బేగం పాల్గొన్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సొసైటీ వారోత్సవాల్లో భాగంగా ప్రతి మండలంలో కూడా సొసైటీ వారోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు రుణాలు తీసుకున్న వారు ప్రతి మూడు నెలలకు ఒకసారి వడ్డీ చెల్లించుకుంటే అధిక బారం పడకుండా ఉంటారన్నారు. ఈ కార్యక్ర మంలో డిసిసి నారాయణరెడ్డి సొసైటీ సిబ్బంది సింగల్ విండో అధ్యక్షులు రామాంజుల్ రెడ్డి తాటి గుంటపల్లి సర్పంచి గోపీనాథ్ రెడ్డి మాజీ ఎంపీటీసీ నాగభూషణం మాజీ సర్పంచ్ రామచంద్రారెడ్డి సీతంపేట వైసిపి నాయ కులు వెంకటరాజు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

పుస్తక పఠనంతోనే సంపూర్ణ విజ్ఞానం

విశాలాంధ్ర - బి.కొత్తకోట : బి.కొత్తకోట గ్రంథాలయం శాఖ ఏర్పాటు చేసిన 55వ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమం శనివారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బి.కొత్తకోట మండలం సింగల్ విండో అధ్యక్షులు అమరనాథ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ గ్రంథాలయాలు దేవాలయాలు లాంటివని, ప్రతి విద్యార్థి గ్రంథాలయాల్లోకి వెళ్లాలని అక్కడ ఉన్న పుస్తకాలు చదవడం వల్ల లోక పరిజ్ఞానం పెరుగు తుందని, ఎక్కడెక్కడ ఏమి జరుగుతున్నాయని విషయాలు అందులో ఉంటాయని పేర్కొన్నారు. అనంతరం ముఖ్య అతిథులుగా హాజరైన వారికి గ్రంథాలయ అధికారి తులసి నాయక్ శాలువాలు కప్పి సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ రెడ్డి శేఖర్, ప్రధానోపాధ్యాయురాలు భువనేశ్వరి, వైకాపా నాయకులు ఎస్. ఎస్.ఫయాజ్,నగీనా బేగం, బొరుగుల సలీం బాషా,నక్కా మహేష్,మధుసూదన్ రెడ్డి, శశిభూషణ్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థుల కార్తీక వనభోజనం

విశాలాంధ్ర-పుల్లంపేట : కృష్ణంపల్లి ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం కార్తీక వనభోజన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ప్రతి ఏడాది కార్తీక మాసంలో వనభోజన కార్యక్రమాన్ని, గ్రామస్తులు, పేరెంట్స్ కమిటీ సభ్యులు ఉపాధ్యాయుల సహకారంతో నిర్వహిస్తామని ప్రధానోపాధ్యా యులు రమణమూర్తి తెలిపారు. గ్రామ ప్రజలంతా ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని శివపార్వతులకు ప్రత్యేక పూజలు నిర్వహించి వనభోజనంలో పాల్గొంటారన్నారు. అనంతరం విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు.

గ్రంథాలయాలలో పుస్తక పఠనంతో విజ్ఞానం

విశాలాంధ్ర-సంబేపల్లె : గ్రంథాలయాలు విజ్ఞాన కేంద్రాలు అని గ్రంథాలయ అధికారి రెడ్డిశేఖర్ పేర్కొన్నారు. 55వ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా మండల కేంద్రంలో విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖన పోటీలను నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. పోటీల్లో మోడల్ స్కూల్ విద్యార్థులు, సంబేపల్లె జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ దిలీపుమార్, హెచ్ఎం నర్సింహారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పెనగలూరు ఎస్ఐగా హేమాద్రి బాధ్యతలు

విశాలాంధ్ర-పెనగలూరు : పెనగలూరు ఎస్ఐగా హేమాద్రి బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న ఎస్ఐ చెన్నకేశవ రాయచోటి సైబర్ క్రైంకు బదిలీ అయ్యారు. సైబర్ క్రైంలో పనిచేస్తున్న హేమాద్రి పెనగలూరు ఎస్ఐగా బదిలీపై వచ్చారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతలను కాపాడేందుకు ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు.

ఉపాధి హామీ పనులు గుర్తించండి

విశాలాంధ్ర-చిన్నమండెం : 2023-24 సంవత్సరానికి సంబంధించిన ఉపాధి హామీ పథకం కింద పనులను గుర్తించాలని ఏపీడీ పేర్కొన్నారు. శుక్రవారం ఉపాధి హామీ పథకం కార్యాలయంలో ఉపాధి సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2023-24 ఆర్థిక సంవత్సరానికిగాను 46 పనులకు గాను రూ.1.80 కోట్లను గుర్తించామన్నారు. డిసెంబర్ నుంచి మండలంలో ఉపాధి హామీ పథకం కింద పనులను ప్రారంభించాలన్నారు. మామిడి తోటల సంరక్షణ కోసం రైతులకు అవగాహన కల్పించాలన్నారు.

విద్యార్థులకు బహుమతుల ప్రధానం

విశాలాంధ్ర-చిట్వేలి : మండలంలోని స్థానిక శాఖా గ్రంథాలయం నందు గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా శనివారం మహిళ దినోత్సవం సందర్భంగా ఇందిరాగాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా గ్రంథ పాలకుడు శ్రీనివాసులు అధ్వర్యం లో ఆటల పోటీలలో గెలుపొందిన ప్రాధమిక పాఠశాలల విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రాజారాం, అన్నయ్య, చిన్నబాబు, విద్యార్థిని. విద్యార్థులు పాల్గొన్నారు.

పరిసరాల శుభ్రతే మన భద్రత

విశాలాంధ్ర-కెవిపల్లి : కె.వి.పల్లి మండలం జి.కొత్త పల్లి ప్రాథమిక పాఠశాల యందు ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవంలో భాగంగా ర్యాలీ నిర్వహించడం జరిగింది. పరిసరాల భద్రత మన భద్రత,ఆరు బయట దొడ్డికి అందరికీ అడ్డంకి ,ఆరోగ్యమే మహాభాగ్యం, మరుగుదొడ్లను ఉపయోగించండి రోగులకు దూరంగా ఉండండి అంటూ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి.చంద్రశేఖర్, ఉపాధ్యాయురాలు బి.భాగ్యలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

పోస్టర్లు విడుదల

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: రాయచోటి పట్టణం గాలివీడు రోడ్డులో ప్రసాద్ బాబు కార్యాలయంలో తెలుగు నాడు స్టూడెంట్స్ ఫెడరేషన్ వారి ఆధ్వర్యంలో నవంబర్ 21 నుండి 30 వరకు జరిగే సంక్షేమ హాస్టల్ పోరుబాట (హాస్టల్ సమస్యల పరిష్కారం కొరకు) చేపట్టిన కార్యక్రమానికి సంబంధించి మాజీ టిటిడి పాలకమండలి సభ్యులు రాయచోటి తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రీసుగవాసి ప్రసాద్ బాబును కలిసి పోస్టర్స్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంటరీ అధ్యక్షుడు పోలి శివకుమార్,రాయచోటి నియోజకవర్గ అధ్యక్షుడు దేవేంద్ర యాదవ్ , రాజంపేట ఉపాధ్యక్షుడు కటారు శివ,అధికార ప్రతినిధి బండపల్లి సాయి ప్రతాప్,సాయి ప్రముఖ్,పాటుకూరి చంద్రశేఖర్, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు

పీహెచ్‌సీని తనిఖీ చేసిన జిల్లా మలేరియ అధికారి

విశాలాంధ్ర - మదనపల్లె రూరల్ : ప్రాథమిక ఆరోగ్యకేంద్రం సిటియంను ఆకస్మిక తనిఖీ చేశారు.ఆసుపత్రి యందు జరుగు కార్యక్రమాల గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఫ్యామిలీ ఫిజియన్ కాన్సెప్ట్ గురించి వాకబు చేశారు.తరువాత క్రాస్ రోడ్డులో జరుగుతున్న ఎల్.సి.డి.సి కార్యక్రమాన్ని సందర్శించి ఆశా కార్యకర్తలు చేస్తున్న సర్వే ను పర్యవేక్షించారు.వారికి సలహాలు సూచనలిచ్చారు. వీరి వెంట సబ్ యూనిట్ అధికారి గఫూర్ మరియు సూపర్ వైజర్ దేవేంద్ర వైద్యాధికారులు డాక్టర్ సునీత,డాక్టర్ ఝాన్సీ పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతులు ప్రదానం

విశాలాంధ్ర-నందలూరు :: గ్రంధాలయ వారోత్సవాల్లో భాగంగా స్థానిక నందలూర్ గ్రంథాలయంలో శనివారం నాడు వ్యాసరచన డ్రాయింగ్ చెస్ ముగ్గుల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నాగిరెడ్డి పల్లె సర్పంచ్ జంబు సూర్యనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ విద్యార్థుల్లో ప్రతిభ వెలికితీసి వారిలో పోటీతత్వం పెంపొందించడానికి ఈ పోటీలు ఉపయోగపడతాయి అని తెలిపారు. సభా అధ్యక్షుడు గ్రంథాలయ అధికారి రవిశంకర్ రాజు నాగిరెడ్డి పల్లె హై స్కూల్ గంగిరెడ్డి, నాయకులు రౌఫ్ బాష, కృపానందం, విశ్రాంత ఉపాధ్యాయుడు చెంచునాగయ్యలు మాట్లాడుతూ విద్యార్థులు నిరంతరం పుస్తకాలు చదవడం అలవాటు చేసుకోవాలి అని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రంధాలయ సహాయకులు రవి, నందలూర్, నాగిరెడ్డి పల్లె జోసెఫ్ స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

తడి,పొడి చెత్త ఏరివేత పేరుతో కార్మికుల పరిభారం తగ్గించాలి

- పారిశుద్ధ్య కార్మికుల సంఖ్యను పెంచాలి
- ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా

విశాలాంధ్ర - మదనపల్లె : మదన పల్లి పురపాలక సంఘంలో పని చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు తడి,పొడి చెత్త ఏరివేత పేరుతో కార్మికులకలపై పనిభారాన్ని మోపు తున్నారని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ,ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సురేష్ కుమార్ ఆరోపించారు.శనివారం పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ మున్సిపల్ కార్యాలయం వద్ద పారిశుద్ధ్య కార్మికులు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మదనపల్లి పట్టణం రోజు రోజుకూ విస్తరణ చెందుతున్నదని,పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా పట్టణంలో పారిశుద్ధ్య ఔట్ సోర్సింగ్ కార్మికుల సంఖ్యను పెంచాలని ఎన్నిసార్లు అధికారులకు,ప్రజాప్రతినిధులకు చెప్పినా పట్టించుకోవడం లేదన్నారు.జనాభాకు అనుగుణంగా పారిశుద్ధ్య కార్మికులు లేకపోవడంతో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు పనిభారం పెరిగిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.కరోనా సమయంలో తీసుకున్న డైలీ వేజెస్ కార్మికులను ఆప్కాస్ లో చేర్చాలని,చనిపోయిన కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు.పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు పట్ల మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని,కరోనా సమయంలో పారిశుద్ధ్య కార్మికులను పొగిడిన ప్రభుత్వాలు పాలకులు,సమస్యలు పరిష్కారం చేయడానికి ముందుకు రాలేదని,సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ డిసెంబర్ 1వ తేదీ నుంచి మదనపల్లి మున్సిపాలిటీలో పారిశుద్ధ్య పనులు చేయకుండా విధులు బహిష్కరిస్తామని,ఇందుకు పట్టణ ప్రజలు మద్దతు తెలిపాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు మస్తాన్,ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి దేవ,తిరుమల,నాగరాజు, వాసు,మధు,గోపాల్,శేఖర్,భాగ్యలక్ష్మి, ఉమారాణి, నాగరాజు పాల్గొన్నారు.

వీసీకే స్టేట్ మీడియా సెక్రటరీగా టిఏపీర్ బాషా

విశాలాంధ్ర - మదనపల్లె రూరల్ : విడుదలై చిరుతైగల్ కట్చి (వీసీకే పార్టీ) స్టేట్ మీడియా వింగ్ సెక్రటరీగా మదనపల్లెకు చెందిన టి.ఎ.పీర్ బాషాను నియమించడం జరిగింది.వీసీకే పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాఖ కార్యవర్గ సమా వేశాలు రెండు రోజులపాటు గుంటూరులో జరిగాయి.ఈ సమా వేశాల్లో వీసీకే పార్టీ ఆంధ్రప్రదేశ్ స్టేట్ కమిటీని నూతనంగా ఎన్నుకున్నారు. వీసీకే పార్టీ జాతీయ అధ్యక్షుడు,చిదంబరం పార్లమెంటు సభ్యుడు డాక్టర్ తిరుమావళవన్ ప్రకటించిన ఈ నూతన కార్యవర్గంలో పీర్ బాషాను స్టేట్ మీడియా సెక్రటరీగా నియమించారు. పీర్ బాషా ప్రస్తుతం భారతీయ అంబేడ్కర్ సేన (బాస్) ముస్లిం విభాగం కో-ఆర్డినేటర్ గా పనిచేస్తున్నారు. ఇప్పుడు అదనంగా అయన వీసీకే పార్టీ స్టేట్ మీడియా సెక్రటరీగా బాధ్యతలు స్వీకరించారు.తన పేరును వీసీకే స్టేట్ కమిటీకి సిఫారసు చేసిన వీసీకే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పీటీయం శివప్రసాద్ తోపాటు వీసీకే జాతీయ అధ్యక్షులు తిరుమావళవన్,తెలుగు రాష్ట్రాల ఇంచార్జి బాలసింగం,రాష్ట్ర అధ్యక్షులు విద్యాసాగర్ లకు పీర్ బాషా కృతజ్ఞతలు తెలియజేశారు. తనకు అప్పగించిన పదవిని గొప్ప బాధ్యతగా భావిస్తున్నానని, ఆంధ్రప్రదేశ్ లో పార్టీని బలోపేతం చేయడానికి మీడియా సెక్రటరీగా క్రియాశీలక పాత్ర పోషిస్తానని అయన మీడియాకు తెలియజేశారు.గత రెండు దశాబ్దాలుగా అనేక సేవా కార్యక్రమాల్లో పీర్ బాషా క్రియాశీలకంగా పనిచేస్తున్నారని,మానవత్వం వున్న మంచి మనిషి పీర్ బాషా అని,అలాంటి వ్యక్తిని వీసీకే పార్టీ స్టేట్ మీడియా సెక్రటరీగా నియమించడం హర్షణీయమని స్థానిక వీసీకే మరియు బాస్ నాయకులు గిన్నెల మనోహర్ రెడ్డి, అమీర్, సయ్యద్, రోషన్, గౌస్, మహమ్మద్,సొన్నికంటి రెడ్డెప్ప, తలారి కృష్ణ,జనార్దన్, నర్సీ,రెడ్డిప్రసాద్,ప్రశాంత్,రాజేష్ హర్షం వ్యక్తం చేశారు.

సెమిస్టర్ పరీక్ష ఫలితాలలో
శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాల ఎంబీఏ విద్యార్థుల ప్రభంజనం

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాల ఎంబీఏ రెండవ సం వత్సరం చివరి సెమిస్టర్ విద్యార్థినీ విద్యార్థులు, యూనివర్సిటీ విడుదల చేసిన ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనపరిచి 100 శాతం ఉత్తీర్ణత సాధించారని శ్రీ సాయి విద్యా సంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుధాకర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ఎస్. ఆస్మా 88శాతంతో మొదటి ర్యాంకు ఎస్. తులసి 87.5శాతంతో రెండవ ర్యాంకు మరియు ఎస్ .సిమ్రాన్ 87శాతంతో మూడవ ర్యాంకు సాధించి యూనివర్సిటీ స్థాయిలో అగ్రగామిగా నిలిచారని తెలియజేశారు .ప్రతిభ కనపరిచిన విద్యార్థినీ విద్యార్థులను మరియు ఫలితాల సాధనలో భాగమైన అధ్యాపకులను అభినందిస్తూ, ,ప్రతి ఒక్కరికి ఉద్యోగ ఉపాధి భరోసా కల్పించడానికి మౌలిక వసతులు కల్పిస్తున్నామని వివరించారు. వీరిని ఆదర్శంగా తీసుకుని మిగిలిన విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని దిశానిర్దేశం చేశారు. ప్రతి విద్యార్థి లక్ష్యాన్ని నిర్దేశించుకుని అంకితభావంతో కృషి చేయాలని, క్రమశిక్షణతో ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత స్థానాన్ని అధిరోహించాలని సూచించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి. బాలాజీ ఎంబీఏ విభాగాధిపతి కొత్తపల్లి ఇంతియాజ్ వివిధ విభాగాల అధిపతులు మరియు అధ్యాపకులు అభినందించారు.

సేవే లక్ష్యంగా లయన్స్ క్లబ్ సేవలు

విశాలాంధ్ర-రాయచోటి టౌన్: సమాజ సేవే లక్ష్యంగా లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ సేవలు కొనసాగు తున్నాయని యస్ఐ మహమ్మద్ రఫీ కొని యాడారు. లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో శనివారం ఉపాధ్యక్షు లు హరీష్ చంద్ర ఆర్థిక సౌజన్యంతో వారి తల్లి చంద్రావతి జ్ఞాపకార్థం జిల్లా గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన యస్ ఐ మహమ్మద్ రఫీ మాట్లాడుతూ ముగ్గు అనేది ఇంటి వాకిలి ఇంటి లోపల అందంగా అలంకరించు ప్రాచీన కాలం నుండి వస్తున్న భారతీయ సంప్రదాయమని, సంప్రదాయాలకు నిలయంగా ముగ్గులు నిలుస్తాయని అన్నారు. సమాజ సేవ చేడంలో లయన్స్ క్లబ్ సేవలు దినదినాభివృద్ధి చెందుతున్నాయన్నారు. అనంతరం అధ్యక్షులు షేక్ మహమ్మద్ మాట్లాడుతూ తాను అధ్యక్షునిగా నియామకం అయినప్పటి నుంచి 100 సేవా కార్యక్రమాలు దాటుకొని సేవా దృక్పథంతో ముందుకు సాగుతున్నామన్నారు. దాతల సహకారంతో కేవలం 5 నెలల స్వల్ప వ్యవధిలోనే తమ అధ్వర్యంలో చేయడం 100 కార్యక్రమాలు చేయడం పట్ల ఆనందంగా వుందన్నారు. మున్ముందు సమాజ సేవే లక్ష్యంగా సేవా కార్యక్రమాలు ముమ్మరం చేస్తామని తెలిపారు. తన మీద బాధ్యత మరింత పెరిగిందన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మహమ్మద్ ను పలువురు వక్తలు అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి భరత్ రెడ్డి, కోశాధికారి లయన్ రత్నమా ఆచారి, డైట్ ఇన్చార్జి ప్రిన్సిపల్ శివ భాస్కర్, అధ్యాపకులు శ్రీదేవి, అసదుల్లా, జిల్లా సర్వేయర్ ఎస్ మునిస్వామి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జగనన్న క్రీడా సంబరాలు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: జగనన్న క్రీడా సంబరాల్లో భాగంగా నేడు స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల, నేతాజీ సర్కిల్ నందు రాయచోటి నియోజకవర్గ కబడ్డీ ఎంపికలు నిర్వహించడం జరిగింది. ఈ ఎంపికలలో 17 సంవత్సరాలు పైబడిన క్రీడాకారులు అబ్బాయిలు మరియు అమ్మాయిలు దాదాపు 100 మంది పాల్గొన్నారు. ఈ ఎంపికలు రాయచోటి నియోజకవర్గ పీడీ, పీఇటి ల ఆధ్వర్యంలో ప్రతిభ కలిగిన జట్లను ఎంపిక చేయడం జరిగిందని జగనన్న క్రీడా సంబరాల నియోజకవర్గ ఇంచార్జి రెడ్డయ్య ఒక ప్రకటన లో తెలిపారు. ఎంపికైన క్రీడాకారులు జిల్లాస్థాయి ఎంపికలలో పాల్గొనాల్సి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో దాదాపు 20 మంది వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారని తెలిపారు.

విద్యార్థులకు బహుమతులు ప్రదానం

విశాలాంధ్ర-నందలూరు : గ్రంధాలయ వారోత్సవాల్లో భాగంగా స్థానిక నందలూర్ గ్రంధాలయంలో శనివారం నాడు వ్యాసరచన డ్రాయింగ్ చెస్ ముగ్గుల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నాగిరెడ్డి పల్లె సర్పంచ్ జంబు సూర్యనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ విద్యార్థుల్లో ప్రతిభ వెలికితీసి వారిలో పోటీతత్వం పెంపొందించడానికి ఈ పోటీలు ఉపయోగపడతాయి అని తెలిపారు. సభా అధ్యక్షుడు గ్రంధాలయ అధికారి రవిశంకర్ రాజు నాగిరెడ్డి పల్లె హై స్కూల్ గంగిరెడ్డి, నాయకులు రౌఫ్ బాష, కృపానందం, విశ్రాంత ఉపాధ్యాయుడు చెంచు నాగయ్యులు మాట్లాడుతూ విద్యార్థులు నిరంతరం పుస్తకాలు చదవడం అలవాటు చేసుకోవాలి అని కోరారు. అనంతరం గంగిరెడ్డి విశ్రాంత ఉపాధ్యాయుడు చెంచునాగయ్యను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ సహాయకులు రవి, నందలూర్, నాగిరెడ్డి పల్లె జోసెఫ్ స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

25న చలో పార్లమెంట్ మార్చ్ కరపత్రాలు విడుదల

విశాలాంధ్ర-పీలేరు: అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలోజరిగే చలో పార్లమెంట్ మార్చ్ కరపత్రాలను ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు టీ ఎల్ వెంకటేష్ ,జక్కల వెంకటేష్ లు పీలేరులోని స్థానిక నిరుద్యోగులు, విద్యార్థులతో కలిసి విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారంలోకి రావడం కోసం నరేంద్ర మోడీ యువతకు అనేక వాగ్దానాలు చేసి వచ్చిన తర్వాత వాటిని పూర్తిగా విస్మరించారన్నారు నేపథ్యంలో యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని అదేవిధంగా పార్లమెంటులో భగత్ సింగ్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ యాక్ట్ ప్రవేశపెట్టాలని పోటీ పరీక్షలకు హాజరయ్యే నిరుద్యోగులకు ఉచిత స్టడీ మెటీరియల్స్ ఉచిత కోచింగ్ ఇవ్వాలని, ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలపై శ్వేత పత్రం విడుదల చేసి భర్తీకి చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హోదా విభజన హామీలు, విద్య వైద్య సంస్థలకు అధిక నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 25న చలో పార్లమెంట్ మార్చ్ నిర్వహిస్తున్నా మన్నారు. నిరుద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొని జయ ప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్య క్రమంలో స్థానిక నిరుద్యో గులు విద్యార్థులు పాల్గొన్నారు.

రైతులకు వ్యాపారస్తులకు అందుబాటులోకి మార్కెట్ యార్డ్
మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ వండాడి వెంకటేశ్వర్లు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: మార్కెట్ యార్డ్ రైతులకు,వ్యాపారవులకు అందు బాటు లోకి తీసుకొస్తామని మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ వండాడి వెంకటేశ్వర్లు చెప్పారు.శనివారం రాయచోటి మార్కెట్ యార్డ్ లో రాయచోటి పట్టణానికి చెందిన హోల్‌సేల్ వ్యాపారస్తులు, రైతులు ప్రముఖ మైనార్టీ మండి వ్యాపారాలు,పెద్దలతో కలిసి మార్కెట్ అభివృద్ధిపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారి సలహాలు సూచనలను స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వ్యాపారస్తులు ప్రధానంగా బండ్ల(ఫ్రూట్స్ మండీలు)వ్యాపారాలు మొత్తం ఈ మార్కెట్ యార్డ్ లోకి వచ్చేందుకు కావలసిన మౌలిక సదుపాయాలను కల్పించడానికి తాను సిద్ధంగా ఉన్నానని చెప్పారు.వైసిపి అన్నమయ్య జిల్లా అధ్యక్షులు రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి తనపై ఎంతో నమ్మకంతో నాకు ఈ బాధ్యతను అప్పగించారని ఆయన నమ్మకాన్ని వమ్ము కానీయకుండా అభివృద్ధి చేసేందుకు నా వంతు కృషి చేస్తానని చెప్పారు.అందుకు మీరందరి సహాయ సహకారాలు కూడా కావాలని చెప్పారు.మార్కెట్ యార్డ్ ఉపయోగంలోకి తీసుకొచ్చేందుకు కావలసిన అన్ని ఏర్పాట్లు చేస్తామని అందుకోసం ఆవరణమంతా పూర్తిగా శుభ్రపరిచే కార్యక్రమాన్ని చేపడుతున్నాం అని చెప్పారు.దీనికోసం పిచ్చి మొక్కలను తొలగించి(జంగల్ క్లియరెన్స్)శుభ్రపరిచి మౌలిక సదుపాయాలను కల్పిస్తామన్నారు.రైతులు తాము పండించిన పంటలను నేరుగా వారే అమ్ముకునే విధంగా కూడా ఏర్పాటు చేస్తామన్నారు,బాలికల ఉన్నత పాఠశాల సమీపంలో రైతు బజార్ కూడా మరిన్ని సౌకర్యాలు కల్పించి త్వరలోనే అందుబాటులోకి తీసుకొని వస్తామని తెలిపారు, అక్కడ ప్రజలకు మాంస ప్రియుల కోసం సముద్రపు మాంస ఉత్పత్తులను(సీ ఫుడ్)కూడా అందుబాటులోకి తీసుకొని వస్తామని వీటిలో లైవ్ ఫిష్ చాపలు,రొయ్యలు పీతలతో పాటు మరి ఎన్నో సముద్రపు ఉత్పత్తులను అందుబాటులోకి తీసుకొస్తామని తెలి పారు. రైతులకు మరింత మేలు జరిగేలా పనిచేస్తామని రైతుల శ్రేయస్సు కోరే రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి లక్ష్యంగా ఉన్నాడు కాబట్టే ఆ దిశగా తాము కూడా పనిచేస్తామని తెలిపారు రైతులకు మేలు జరిగే విధంగా మార్కెట్ అభివృద్ధి సాధించాలంటే ప్రజలు వ్యాపారుల సహకారం కావాలని వారిని కోరారు ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ తబ్రేజ్ ఖాన్, వైసీపీ నాయకులు హబీబ్ ఖాన్,కో ఆప్షన్ సభ్యులు జాఫర్ అలీఖాన్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు చెన్నూరు అన్వర్ బాషా ,హరూన్ బాషా,హసన్ బాషా రైతు సంఘం నాయకులు రవి రాజు సుగవాసి కొండ,శేఖర్, ఇర్షాద్,సెక్రటరీ మదన్మోహన్ రెడ్డి, బీసీ నాయకులు రాచవీటి రవి, భూషణ, రామాంజులు, వెంకటేష్,డైరెక్టర్లు, యార్డ్ సిబ్బంది, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

డీఐఓగా డాక్టరు ఉషశ్రీ

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: అన్నమయ్య జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి (డి.ఐ. ఓ)గా డాక్టర్ ఉషశ్రీ ని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీచేశారు. డాక్టర్ ఉషశ్రీ అన్నమయ్య జిల్లా కేంద్రంలో ని రాయచోటి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కొండయ్య కు నియామక ఆదేశాలు అందచేసి జాయినింగ్ రిపోర్ట్ సమర్పించారు. గతంలో డి.ఐ. ఓ.గా డాక్టర్ జమాల్ బాషా ఉండేవారు.డాక్టర్ జమాల్ బాషా అల్లూరి సీతారామరాజు జిల్లా కు డి.ఎమ్.హెచ్.ఓ.గా పదోన్నతి పై వెళ్లారు.అప్పటి నుండి డి.ఐ. ఓ పోస్ట్ రాయచోటి డివిజన్ డిప్యూటీ డి.ఎమ్.హెచ్.ఓ.డాక్టర్ మధుసూదన్ రెడ్డి ఇంచార్జి గా వ్యవహరించారు. ఈసందర్భంగా డి.ఎమ్.హెచ్.ఓ. డాక్టర్ కొండయ్య,అదనపు డి.ఎమ్హెచ్.ఓ.డాక్టర్ శైలజ,డిప్యూటీ డి.ఎమ్.హెచ్.ఓ.డాక్టర్ మధుసూదన్ రెడ్డిడి.ఎన్.ఎమ్.ఓ.విష్ణువర్ధన్ రెడ్డి,,డిస్ట్రిక్ట్ ప్రోగ్రాం ఆఫీసర్ ఆర్.బి.ఎస్.కే. డాక్టర్ శేషగిరి బాబు,ఎస్.ఓ.ఓబుల్ రెడ్డి, డి.ఎమ్.ఓ.వేణుగోపాల్,డి.సి.హెచ్.ఎస్.డాక్టర్ చంద్రశేఖర్, హెల్త్ ఎడ్యుకేటర్ మహమ్మద్ రఫీ, డి.ఎమ్.హెచ్.ఓ కార్యాలయ పరిపాలన పర్యవేక్షకులు పుల్లం రాజు,కార్యాలయ సిబ్బంది నూతన డి.ఐ. ఓ కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా డాక్టర్ ఉషశ్రీ మాట్లాడుతూ గౌరవ డి.ఎమ్.హెచ్.ఓ ఆధ్వర్యంలో జిలా వైద్య ఆరోగ్య శాఖ అధికారుల సహకారంతో అంకితభావంతో తన విధులు నిర్వర్తిస్తానని అన్నారు. ఇందుకు జిల్లాలోని పి.హెచ్.సి ల వైద్యులు, ఆరోగ్య సిబ్బంది సహకరించాలని కోరారు.

ఘనంగా శ్రీదేవి భూదేవి సమేత సౌమ్యనాథ కళ్యాణం

విశాలాంధ్ర-నందలూరు : జిల్లాలోనే ప్రసిద్ధి చెందిన నందలూరు శ్రీ సౌమ్యనాథస్వామి ఆలయంలో శనివారం ఘనంఘా భూదేవి శ్రీదేవి సమేత శ్రీసౌమ్యనాథ స్వామి కళ్యాణాన్ని ఆలయ చైర్మెన్ అరిగెల సౌమిత్రి చంద్రనాథ్ అత్యంత వేడుకగా నిర్వహించారు. రాజంపేటకు చెందిన మాచవరం ప్రతాప్ ఆచారి, లక్ష్మీ రాజేశ్వరి దంపతుల ఆధ్వర్యంలో ఈ కళ్యాణము జరుగగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కళ్యాణానికి రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డి అతిధులుగా పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా అన్న ప్రసాదాలు పంపిణీ చేశారు.

ఉపాధి హామీ బిల్లులు ఇవ్వాలి

విశాలాంధ్ర-పీలేరు: ఉపాధి హామీ ఎన్నో పోరాటాల ఫలితంగా గ్రామీణప్రాంత ప్రజలకు1సంవత్సరానికి 200రోజులుపనులు కల్పించడం ఈపథకం ముఖ్య ఉద్దేశమని, పల్లేలు విడిచి పట్టణాలకు వలసలు పోకుండా మండల అధికారులు భాధ్యత, అని, కాని మండలంలోఅలా జరగడం లేదని, గతంలో చేసిన పనులకు బిల్లులు అందక ఆఫీసుల చుట్టూ తిరిగే రోజులు ఇప్పుడు, ఇంకుడు గుంతలు అధికారులు కొలతలు ప్రకారంచేశారు. అయినా మండలంలో కొంత మందికి అదేపనికి బిల్లులువేశారు.. కానిదళితుల విషయంలో ఎందుకో వేనకడుగు వేస్తున్నారు. ఇలాగే కొంతకాలం కొనసాగితే పట్టణాల బాటలో దళితులు ఆలోచనలో వున్నారు. ఇప్పటికీ క్లేన ఉపాధిహామీ మండల, పంచాయితీ అధికారులు బిల్లుల కోసం జిల్లా అధికారులకు తెలిపి న్యాయం చేయాలని, ఉపాధి హామి పథకంలో పనులుచేసిన ప్రజలు కోరుతున్నారు. ఈ సమస్యలు తెలిపేందుకు జిల్లా కలెక్టర్ నిర్వహించే స్పందనలో మండల దళితులు పాల్గొననున్నారు.

నాడు నేడు పనులు ప్రారంభించిన ఎంపీపీ

విశాలాంధ్ర -వీరబల్లి: రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా నాడు నేడు పనులు నిర్వహించారు. ఈ పనులు కూడా వరల్డ్ వ్యాప్తంగా నాడు నేడు పనులు బాగుందాయని తెలిపారు అదేవిధంగా గతంలో ప్రభుత్వ పాఠశాలలో చూస్తే ఎంత దారుణంగా ఉన్నాయో ప్రతి విద్యార్థికి తల్లిదండ్రులకు తెలుసు కనీస వసతులు కూడా లేకుండా పోయాయన్నారు. ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాగానే నాడు నేడు పనులు నిర్వహించి గుడ్ ముఖ్యమంత్రిగా పేరు తెచ్చుకున్నారన్నారు . శనివారం మట్లి పంచాయతీ పెద్దూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు అదనపు గదులను నాడు నేడు ద్వారా నిర్వహించారు. ఈ పనులు కూడా వేగవంతం చేయాలని తెలిపారు అనంతరం ఎంఈఓ గిరి వరదయ్య మాట్లాడుతూ మండల వ్యాప్తంగా రెండవ విడత నాడు నేడు పనులు ప్రారంభం ఉన్నాయని పలుచోట్ల పూర్తి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గాలివీటి వీర నాగిరెడ్డి సీతంపేట వైసిపి నాయకులు వెంకటరాజు, సర్పంచి గోపీనాథ్ రెడ్డి, మాజీ సర్పంచ్ రామచంద్రారెడ్డి, మాజీ ఎంపీటీసీ నాగభూషణం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

వీసీకే పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడిగా పాలకుంట శ్రీనివాసులు

విశాలాంధ్ర-పీలేరు: విడుదలై చిరుతైగల్ కట్చి (వీసీకే పార్టీ) రాష్ట్ర కార్యనిర్వాహక కమిటీ సభ్యుడిగా పీలేరుకు చెందిన పాలకుంట శ్రీనివాసులును నియమించడం జరిగింది. వీసీకే పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాఖ కార్యవర్గ సమావేశాలు రెండ్రోజులపాటు గుంటూరులో జరిగాయి. ఈ సమావేశాల్లో వీసీకే పార్టీ ఆంధ్రప్రదేశ్ స్టేట్ కమిటీని నూతనంగా ఎన్నుకున్నారు. వీసీకే పార్టీ జాతీయ అధ్యక్షుడు, చిదంబరం పార్లమెంటు సభ్యుడు డాక్టర్ తిరుమావళవన్ ప్రకటించిన ఈ నూతన కార్యవర్గంలో, శ్రీనివాసులును రాష్ట్ర కార్యనిర్వాహక కమిటీ సభ్యుడిగా నియమితులయ్యారు. శ్రీనివాసులు ప్రస్తుతం భారతీయ అంబేడ్కర్ సేన (బాస్) అన్నమయ్య జిల్లా కో కన్వీనర్ గా పనిచేస్తున్నారు. ఇప్పుడు అదనంగా అయన వీసీకే పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక సభ్యుడిగా బాధ్యతలు స్వీకరించారు. తన పేరును వీసీకే స్టేట్ కమిటీకి సిఫార్స్ చేసిన వీసీకే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పీటీయం. శివప్రసాద్ తోపాటు వీసీకే జాతీయ అధ్యక్షులు తిరుమావళవన్, తెలుగు రాష్ట్రాల ఇంచార్జి బాలసింగం, రాష్ట్ర అధ్యక్షులు విద్యాసాగర్ లకు శ్రీనివాసులు కృతజ్ఞతలు తెలియజేశారు. తనకు అప్పగించిన పదవిని గొప్ప బాధ్యతగా భావిస్తున్నానని, ఆంధ్రప్రదేశ్ లో పార్టీని బలోపేతం చేయడానికి క్రియాశీలక పాత్ర పోషిస్తానని అయన మీడియాకు తెలియజేశారు. శ్రీనివాసులు గత రెండు దశాబ్దాలుగా బాస్ సంస్థలో క్రియాశీలకంగా పనిచేస్తున్నారని, అలాంటి వ్యక్తిని వీసీకే పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడిగా నియమించడం హర్షనీయమని తెలియజేస్తూ స్థానిక వీసీకే మరియు బాస్ నాయకులు ముల్లంగి కృష్ణయ్య,యర్రబల్లి మల్లికార్జున,తంగెళ్ల నాగేంద్ర,కేశవ నారాయణ హర్షం ప్రకటించారు.

భారతదేశం 'జోన్ ఆఫ్ ఆర్క్' గార్ఝాన్సీ లక్ష్మీబాయి

విశాలాంధ్ర-కలికిరి: ఝాన్సీ లక్ష్మీబాయి 194వ జయంతి ఘనంగా వైఎస్ఆర్ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో కలికిరి పట్టణంలో శ్రీనివాస కళాశాల నందు ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి వైయస్సార్ విద్యార్థి విభాగం నాయకుడు మలతోటి నరేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 19, 1828 ఉత్తర భారతదేశ రాజ్యమైన ఝాన్సీ అనే రాజ్యానికి రాణి. 1857లో ఆంగ్లేయుల పరిపాలనకు వ్యతిరేకంగా జరిగిన మొదటి భారత స్వాతంత్ర్య సంగ్రామంలో ప్రముఖ పాత్ర పోషించింది.భారతదేశంలోని బ్రిటిష్ పరిపాలనలో ఝాన్సీ కి రాణి గ ప్రసిద్ధికెక్కినది. 1857 లో భారత దేశ తిరుగుబాటుదార్లలో ముఖ్యమైన వాళ్ళలో ఈమె ఒకరు. భారతదేశంలోని బ్రిటిష్ పరిపాలన ను అడ్డుకున్న వాళ్లకి ఈమె గుర్తుగా నిలిచారు. భారతదేశం "జోన్ ఆఫ్ ఆర్క్" గా ఆమె భారత దేశ చరిత్రలో ఒక గొప్ప వ్యక్తిగా నిలిచిపోయిందన్నారు. . ఈ కార్యక్రమంలో కళాశాల ఏ ఓ అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరిలో భక్తిభావం పెరగాలి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: ప్రతి ఒక్కరిలో భక్తిభావం పెరగాలని టీటీడి పాలకమండలి మాజీ సభ్యులు సుగవాసి ప్రసాద్ బాబు అన్నారు. రాయచోటి పట్టణం మాసాపేట రెడ్డివారిపల్లెలో శ్రీ సీతారా మాలయం ప్రథమ వార్షికోత్సవ సందర్భంగా గ్రామప్రజల ఆహ్వానం మేరకు ముఖ్యఅతిధిగా మాజీ టీటీడీ పాలకమండలి సభ్యులు రాయచోటి తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రీసుగవాసిప్రసాద్ బాబు గారు ఆలయంలోని విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి కొబ్బరి కాయలు కొట్టి ప్రసాదాలు స్వీకరించారు.ఈ సందర్భంగా గ్రామస్తులు ప్రసాద్ బాబు గారినిన శాలువా,పూలమాలతో ఘనంగా సత్కరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరిలో భక్తిభావం పెరగాలని,అప్పుడే సమాజం సన్మార్గంలో పయనిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో చెంగలరాయుడు, సుగవాసి శ్రీనివాసులు, మున్సిపల్ కోప్షన్ మెంబర్ అయావారెడ్డి, 1వార్డ్ కౌన్సిలర్ సుగవాసి ఈశ్వర్ ప్రసాద్, 2వార్డ్ కౌన్సిలర్ సుగవాసి శ్యాంకుమార్, మలరెడ్డి,బోనంశెట్టి తిమ్మయ్య,కొట్టే శేఖర్, జావిద్, ఆమీర్ గ్రామనాయకులు,ప్రజలు పాల్గొన్నారు.

ఇందిరా గాంధీ జయంతి ఉత్సవాలు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: భారత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ 105వ జయంతి ఉత్సవాలను అన్నమయ్య జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాయచోటి నియోజక వర్గం ఇంచార్జ్ అల్లా బకస్ సీఎల్పీ ఆధ్వ ర్యంలో ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా పిసిసి డెలిగేట్ ఎస్ఎండి గౌస్ హాజరయ్యారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరాగాంధీ మొట్టమొదటి మహిళా ప్రధానిగా పని చేశారని దేశంలో అనేక పథకాలు ప్రవేశపెట్టి ప్రజల ఆదరణ పొందాలని పేర్కొన్నారు .ఆమె ఎన్నో సంస్కరణలు ప్రవేశపెట్టి భారత దేశ కీర్తిని ప్రచురింప చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో అల్లా బకస్ మాట్లాడుతూ అలీన దేశ అధ్యక్షురాలుగా పనిచేసే బ్యాంకు జాతీయకరణ ఎన్నో సాహసే పేట నిర్ణయాలతో యావత్ భారత్ దేశ అమ్మ ఇందిరమ్మగా పేరుపొందారున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పీసీసీ మైనార్టీ ఉపాధ్యక్షుడు మహమ్మద్ రఫీక్, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు చెన్న కృష్ణ .జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మంజునాథ .రామాపురం మండల అధ్యక్షుడు రామదాస్ ,ఖాదర్ ఖాన్, రవణమ్మ ,మహబూబ్ జాన్ ,జగదీశ్వర్ రెడ్డి, రఘునాథరెడ్డి ,సుబ్బారెడ్డి, నరసింహారెడ్డి, ఇమ్రాన్ ,ఇర్ఫాన్ ,వెంకీ నాగ రామాంజులు సతీష్ బ్రహ్మయ్య దినకర్ మహేష్, మణికంఠ, రెడ్డి శేఖర్ పాల్గొన్నారు.

చేనేత కార్మికుల సమస్యల పరిష్కారంపై దృష్టి సారించండి

విశాలాంధ్ర - మదనపల్లె : చేనేత కార్మికుల ఎదుర్కొంటున్న సమస్య పరిష్కరానికి రాష్ట్ర చేనేత శాఖమంత్రి చొరవ చూపాలని ఏపి సంక్షేమ సంఘం చేనేత విభాగం రాష్ట్ర అధ్యక్షులు ఓ.వీరభాస్కర్ విజ్ఞప్తి చేశారు.శనివారం ఆయన (సిల్క్ టౌన్) నీరుగట్టు వారిపల్లెలోని చేనేత కార్మికుల వద్దకు వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా జనాభాలో 18శాతం ఎక్కువ మంది ఉన్న ముఖ్యమైన చేనేత రంగానికి సంబంధించిన మంత్రిత్వశాఖకు చేనేత మంత్రి ఉన్నట్లా,లేనట్లా అన్న సందేహం రాష్ట్రంలో ఉన్న చేనేతలు వ్యక్త పరుస్తున్నారన్నారు. చేనేత మంత్రి మన రాష్ట్రానికి పెద్దఎత్తున పరిశ్రమలకు పెట్టుబడులు తెచ్చారు.కానీ,చేనేతలకు ఎన్ని వేల కోట్ల రూపాయలు విదేశీ పెట్టుబడులు తెచ్చారో బహిరంగంగా చెప్పాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.రాఖీ పండగ కోసం ప్రత్యేకంగా అన్వర్ బాషా అనే చేనేత కార్మికుడు సృజనాత్మకతకు పదునుపెట్టి ఒక చీరను రూపొందించారని,ఈ చీర మొత్తం మీద వివిధ రకాల డిజైన్లలో 33 రాఖీలున్నాయి. ముత్యాలు,తెల్లపూసలు, రంగురాళ్లతో పాటు బంగారంలో పొదిగే రాళ్లను సైతం ఇందులో అమర్చి,ఈ పట్టుచీరకు ఆకర్షణీయమైన రంగురాళ్ళు పొదిగించి,చీర మధ్యలో రాగి ఆకు డిజైన్ ప్రత్యేక ఆకర్షణగా,ముత్యాల్లాంటి తెల్లపూసలను అక్కడక్కడ అమర్చారు. బంగారు నగల్లో పొదిగే రాళ్ళను చీరలో అమర్చారని,వెండి పూసలతో డిజైన్ చేసిన రక్షాబంధన్ పట్టుచీరను ఆరుగురు నేత కార్మికులు శ్రమించి మూడురోజుల్లో రూపొందించడం చేనేత కార్మికుల నైపుణ్యానికి నిదర్శనమని కొనియాడారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం,సంబంధిత శాఖ మంత్రి,రాష్ట్ర ప్రభుత్వం చేనేత రంగానికి సంబంధించిన ముడిసరుకులు తగ్గించాలని,వారిని ఆర్థికంగా ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ చేనేత యువజన సంఘం మహిళా నాయకులు పి.నిర్మల,సునీత,బిసి సంక్షేమ సంఘం చేనేత యువజన మదనపల్లె ఉపాధ్యక్షులు చిన్నకోట్ల చంద్ర తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి దశ నుంచి క్రమశిక్షణ అలవర్చుకోవాలి

విశాలాంధ్ర-నందలూరు :: మండలంలోని ఆడపూరులోని ఏపీ అంబేద్కర్ గురుకులం పాఠశాల మరియు కళాశాల నందు శనివారం చైర్మన్, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ, నందలూరు కే. లతా ఆధ్వర్యంలో న్యాయవిజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలను అధిరోహించాలంటే తల్లిదండ్రులు, గురువు చెప్పిన మాటలు వినాలని వారు చెప్పే క్రమశిక్షణ అలవర్చుకోవాలని, సెల్ ఫోన్ వాడకూడదని, వాట్సాప్ చాటింగ్, ఆన్లైన్ చాటింగ్ చేస్తే నేరాన్ని ఆహ్వానించిన వారవుతారని తెలియజేశారు. టెక్నాలజీ మంచి కోసమే వాడుకోవాలని తెలియని వ్యక్తులతో చాటింగ్ చేయకూడదని తెలియజేశారు. ప్రతి ఒక్క విద్యార్థి సేఫ్ ఎన్విరాన్మెంట్లో లో , సేఫ్ హ్యాండ్స్ లో ఉంటూ బాగా చదువుకొని అనుకున్నవి సాధించాలని తెలియజేశారు. తల్లిదండ్రుల కు తెలియకుండా చేసేటువంటి సీక్రెట్ పనులు వారి పతనానికి మొదటి మెట్టు అని తెలియజేశారు. చాలామంది బాలికలు నేరాన్ని ఆహ్వానిస్తున్నారని, సాంకేతిక పరిజ్ఞానం మనకు ఇచ్చిన అవకాశం సద్వినియోగ పరచుకోకుండా, దుర్వినియోగం పరుచుకుంటున్నారు అని నేరాన్ని ఆహ్వానిస్తున్నారు అని తెలియజేశారు. ఎవరిని నమ్మకూడదని స్నేహితున్ని, స్నేహితంగానే చూడాలని ఏ రూపంలో మోసం చేస్తారో తెలియదు ఆ రూపం మనం కనిపెట్టలేమని ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలని తెలియజేశారు. బాల్యవివాహాల్ని ఒప్పుకోకూడదని , బాల్యవివాహాలు చట్టరీత్యా నేరమని తెలియజేశారు. ఎవరైనా బాల్య వివాహాలు చేయాలని ప్రయత్నిస్తే పోలీసు వారికి లేదా మండల్ లీగల్ సర్వీసెస్ కమిటీ, నందలూరు వారికి తెలియజేయాలన్నారు. ప్రతి ఒక్క విద్యార్థిని వినయం, విధేయతా, కాండక్ట్ మరియు క్యారెక్టర్ కలిగి ఉండాలని, ఇవన్నీ ఒక బాధ్యతాయుతమైన పౌరునిగా తీర్చి దిద్దుతాయని, వీరు సమాజానికి, దేశానికి ఉపయోగపడతారని తెలియజేశారు. తరువాత గ్రంథాలయాన్ని పరిశీలించారు. పిల్లలు సాంస్కృతిక ప్రదర్శన చేసి అందర్నీ ఉత్తేజపరిచారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ మాధవి లత, స్కూల్ మరియు కళాశాల సిబ్బంది, ఎంఎల్ఎస్‌సి సిబ్బంది, పార లీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు.